


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 177 | వెల : 4 | శుక్రవారం 13 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం



- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా






**గాంధీనగర్, జూన్ 12:** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు

మిగతావి 2లో

# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్12:** దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యో పన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఏ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. - టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్కుల ద్వారా

మిగతావి 2లో



# ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**హైదరాబాద్,జూన్12:** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

## - వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత



**ఆదిలాబాద్,జూన్12:** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపా టు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందా రు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసు కుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టన బెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝురి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగు పాట్లకు ఇద్దరు మహిళలు



# విమాన ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

- మృతులకు నివాళి.. బాధిత కుటుంబాలకు సానుభూతి
- పరిహారమిచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి

**హైదరాబాద్,జూన్12:** గుజరాత్‌లోని అహ్మదా బాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నివాసాలపై విమానం కూలిపోయిన ఘటనలో ప్రయాణికులు, సామాన్యులు, వైద్య విద్యార్థులు మరణిం చడంపై ఒక ప్రకటనలో విచారం వ్యక్తం

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి..

- వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశం
- డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బలోపేతానికి ఉన్నతస్థాయి కమిటీ



**హైదరాబాద్,జూన్12:** రాష్ట్రంలో సాధారణకంటే ఎకువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారు లను ఆదేశించారు. గురువారం వరదలు, వానల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నష్టం జరిగిన తర్వాత కాకుండా ముందే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.వీలైనంత మేరకు ప్రాణ, ఆస్తి, ఆర్థికనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, ఆరోగ్యశాఖ కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

## సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు



# విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

## - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూన్12:** గురు కులాల్లోని విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని, నాణ్యమైన విద్య, ఆహారం అందించాలని సిబ్బందికి బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ఆదేశించారు. గురువారం నుంచి విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బీసీ సంక్షేమశాఖ, గురుకుల సొసైటీ అధికారులు, సంక్షేమహాస్టళ్ల వార్డెన్లతో సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డెన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి తేవాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజేపీ సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీలు తిరుపతి, మద్దిలేటి పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించా రు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురా ళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

(మొదటి పేజీ తరువాయి)

మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్నాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## విమాన ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని, మృతుల కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కేంద్రంతోపాటు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

**- సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు**

హైదరాబాద్,జూన్12: తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## పీఎస్సీతో తొలగనున్న లీగల్ చిక్కులు

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



హైదరాబాద్,జూన్12: ఉద్యోగ నియామక ప్రక్రియలో న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) చాలా దోహదపడు తుందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గురువారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నల్సార్ యూనివర్సిటీలో 'ఉద్యోగ నియామకాల్లో న్యాయపరమైన చిక్కులు' అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో యూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్‌తో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. సదస్సు నిర్వహణలో టీజీపీఎస్సీ చొరవ చూపిందని అభినందించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ పీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియలో వివాదాలను తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్, డిజిటలైజేషన్‌ను ఉపయోగించుకోవాల్సిన అవసరముందని తెలిపారు. సదస్సులో టీజీపీఎస్సీ చైర్మన్ వెంకటేశం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్‌ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు-చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



/హైదరాబాద్,జూన్12: గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజామాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు-న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీ-డీపీ ఎంపీలు వేల కోట్లు- నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు వేల కోట్లు-, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- 36 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

/హైదరాబాద్,జూన్12: తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మీని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.




## హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు: దిల్‌రాజు



హైదరాబాద్,జూన్12: హైదరా బాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు-చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు-ఇండస్ట్రీకి ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు. ఉత్తమ చిత్రాలకుగానూ ఇలా నలుగురికి పురస్కారాలు ఇవ్వనుండడం తొలిసారి. అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

## క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

- తల్లిదండ్రుల కన్నీరు మున్నీరు

మేడ్చెల్,జూన్ 12: మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. మృతి చెందిన చిన్నారులు దుర్గా ప్రసాద్ (11), సుబ్రహ్మణ్యం(8)గా గుర్తించారు పోలీసులు. చిన్నారులు అరుంధతి నగర్ లో వుండే బంధువుల ఇంటికి వచ్చారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి శవాలుగా తేలడంతో తీవ్ర విషాదం చోటు-చేసుకుంది. అయితే చిన్నారుల కోసం కుటు-ంబ సభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారుల కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో క్వారీ గుంతవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు చిన్నారుల మృతదేహాలు నీటిలో తేలియాడడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను

# దళితులపై దాడి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డిఎస్పీ ని సస్పెండ్ చేయాలి

**దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని**
**జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసిన కెవిపిఎస్ దళిత సంఘాలు**
**దళితులపై దాడి చేసిన నిందితుల అరెస్టు పై పోలీసుల నిర్లక్ష్యం**
**దాడికి పాల్పడిన అగ్రకుల నాయకులను వెంటనే అరెస్టు చేయాలి**
**కేవీపీస్,సీఐటీయూ,అంబేద్కర్ సంఘం,దళిత ప్రజాసంఘాల డిమాండ్**





వికారాబాద్ జిల్లా జూన్ 13 తాండూర్ : దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయకుండా ఎస్సీ ఎస్టీ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ అగ్రకుల నాయకులకు వత్తాసు పలుకుతున్న తాండూర్ డిఎస్పి ని వెంటనే సస్పెండ్ చేయాలని గురువారం కెవిపిఎస్,సిఐటియూ, వ్యవసాయ కార్మిక, రైతు సంఘం, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం,అంబేద్కర్ సంఘం, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా,సిఐటియూ జిల్లా అధ్యక్షులు రాపోల్ మహిపాల్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బుస్సా చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు.బుగ్గప్ప, ఎం.వెంకటయ్య,కేవీపీస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కొత్తూరు చంద్రయ్య,కొడంగల్ అంబేద్కర్ సంఘం యు.రమేష్ బాబు మాట్లాడుతూ..... వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూర్ గ్రామంలో మే నెల 18న గ్రామానికి చెందిన ఓ దళిత యువకుడు వినయ్ కుమార్, వివాహ అనంతరం సాయంత్రం భారత్ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో ఉద్దేశపూర్వకంగానే ఆ ఊరేగింపు కార్యక్రమాన్ని అడ్డుకొని బూతు మాటలు తిట్టడంతో ఎందుకు తిడుతున్నావు ఊరే ఊరేగింపు కార్యక్రమం తో మీకేమైనా ఇబ్బంది కలుగుతుందా అని ప్రశ్నించిన వారిని కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాల పాలైన బాధితులు ఇట్టి విషయంపై తాండూర్ పోలీస్ స్టేషన్, లో నిందితులపై ఫిర్యాదు చేయగా అప్పటి పూర్తికి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధితులు ఆస్పత్రికి చూపించుకొని ఇంటికి వెళ్లాలని చెప్పడంతో వారు ఆసుపత్రికి చూపించుకొని తిరిగి ఇంటికి వచ్చారు.తిరిగి మరుసటి రోజు పోలీస్ స్టేషన్ కి వెళ్లి నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని పోలీసులను కోరగా ఎవరిపై పోరాట సంఘం కొత్తూరు చంద్రయ్య,కొడంగల్ ఎలాంటి కేసు నమోదు చేయలేదు డీఎస్పీ ఆదేశాల మేరకు మీరు ఇచ్చిన దరఖాస్తు పెండింగ్లో ఉంచామని చెప్పడంతో డీఎస్పీ గ్రామానికి చెందిన ఓ దళిత యువకుడు ని కలిసి ప్రశ్నించగా అగ్రకుల నాయకులు దాడి చేసినట్టు మీ దగ్గర ఏ ఆధారాలు ఉన్నాయో మాకు చూపించాలని బాధితులను బెదిరించడంతో వారు చేసేది ఏమీ లేక వెనతిరిగి దళిత ప్రజా సంఘాల నాయకుల సహాయంతో విలేకరుల సమావేశం నిర్వహించినప్పటికీ డీఎస్పీ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. దళితులపై విచక్షణ రహితంగా దాడి చేసిన నిందితులను ప్రోత్సహిస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు.ఇప్పుడున్న ఈ కాలంలో సైతం దళితులను దేవాలయాల్లోకి రానీయకుండా అంటరానితనాన్ని మూట కట్టుకొని దళిత కుటుంబాలను అవమానిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న అగ్రకుల నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయాల పట్ల జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, స్పందించి గ్రామాన్ని సందర్శించి మళ్లీ గ్రామంలో కుల వ్యవస్థను నిర్మూలించి దళితులపై దాడికి పాల్పడిన అగ్రకుల నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా ప్రజాసంఘాలు కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరాహరుల కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నవీన్,అశోక్,నరేష్,కేవీపీస్ సిఐటియూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే-మహాభాగ్యం ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలు వినియోగించుకోవాలి

**జిల్లా వైద్యాధికారి :వెంకటరమణ**





శంకరపట్నం/జూన్ 12
శంకరపట్నం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు తాడికల్ గ్రామం పల్లె దవాఖానను గురువారం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని, పరిశు భ్రత,పాటించడం వాళ్ళ అనారోగ్య సమస్యలు తగ్గుతాయని ఆయన తెలిపారు.వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ వ్యాప్తి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని అలాగే వైద్య సిబ్బంది ప్రతి గ్రామంలో పర్యటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తూ, వైద్య సేవలు అందించాలని హెచ్చరి ంచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాశ్రీ,గొట్టె శ్రావణ్ కుమార్, సూపర్వైజర్ సరోజినీ దేవి, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.

**ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి.**



ఏటూరు నాగారం మండలం.ములుగు జిల్లా.
ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెదగాలి.రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములు ను అందించడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాములను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో విద్యార్థి తరహాలో కొనసాగుతూ నాణ్యమైన విద్యను అందించేందు కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెదిగినప్పుడే విద్యార్థినీ, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని,పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి సూచన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర కు బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలి.

**మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం.**
**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



ఏటూరు నాగారం మండలం.ములుగు జిల్లా
మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ లతో కలిసి నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్ డిపో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారంలో బస్ డిపో, 50 లక్షలతో మంగపేట మండలంలో చిన్న నూతన బస్టాండ్ నిర్మాణం, నూతన కలెక్టరేట్ వచ్చే వారి సౌకర్యార్థం ములుగు గట్టమ్మ ప్రాంతంలో బస్సు స్టాండ్ మంజూరు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు త్వరలోనే బస్సులు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే ఒక ప్రాంతం మారుమూల ప్రాంతంగా ఉంటుందని , ఏ ప్రాంతానికైతే ప్రధాన వ్యవస్థ మెరుగుగా ఉంటుందో ఆ ప్రాంతాలు త్వరగా అభివృద్ధి చెందుతాయని , ములుగు ప్రాంతంలో నేషనల్ హైవే అందుబాటులోకి రావడం ఆదేవిధంగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ములుగు జిల్లా అతివేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రత్యేకంగా నేషనల్ హైవే కోసం 400 కోట్ల రూపాయలతో పసర సమీప నుంచి ఛత్తీస్ ఘడ్ బార్డర్ లేకులగూడెం వరకు మంజూరు అయి ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో నేషనల్ హైవే అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ములుగు జిల్లా కేంద్రానికి సుమారు 30 – 40 కిలోమీటర్ల దూరంలో బస్సు డిపోలు ఉన్నాయని ఏటూరు నాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా ములుగులో పాటు ఏటూరు నాగారం చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. మంజూరు అయిన బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం మేడారం జాతర వరకు సిద్ధం చేయాలని , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ఘనంగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల గుండెల్లో అధికారులు ప్రభుత్వం చేసిన మంచి పనులు చిరకాలం గుర్తు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, రీజనల్ మేనేజర్ వరంగల్ విజయ భాను, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగంతోనే అణగారిన వర్గాలకు పదవులు : మంత్రి సీతక్క

**- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే దేశంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగ పదవులు దక్కాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**
**- తాడ్వాయి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క**



తాడ్వాయి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే దేశంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగ పదవులు దక్కాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత గిరిజన ఆదివాసి నాయకుల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క అనంతరం జరిగిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహానుభావుని విగ్రహావిష్కరణ ఈ రోజు తన చేతుల మీదుగా నేడు తాడ్వాయి మండల కేంద్రములో ఆవిష్కరించడం సంతోషంగా ఉందని రాజ్యాంగ ఫలాలు పేద బడుగు, బలహీన వర్గాలకు దక్కేలా చేసిన అంబేద్కర్ విగ్రహాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లా, మండల అంబేద్కర్ యువజన సంఘాలు సహకారంతో నేడు అంగరంగ వైభవంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసుకోవడం సంతోషానిచ్చిందని మంత్రి సీతక్క నిర్వాహ కులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు దళిత ఆదివాసి గిరిజన రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.

**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**
**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ఏటూరు నాగారం మండలం.ములుగు జిల్లా. మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళల పేరునే అన్ని పథకాలను మంజూరు చేస్తున్నదని, నేడు ఇందిరమ్మ ఇళ్ళను సైతం మహిళల పేరునే మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం ఐ టి డి ఏ గిరిజన భవనంలో ఏటూరు నాగారం, ఎస్ ఎస్ తాడ్వాయి, కన్నాయి గూడెం, మంగపేట మండలాల్లోని నిరుపేదలకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిఇంది రమ్మ గృహాల నిర్మాణ కోసం మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడమే కాకుండా మంజూరు కి అనుమ తివ్వగాని, మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. గత పది సంవ త్సరాల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం సంవత్సరానికి వెయ్యి ఇండ్లను కూడా మంజూరు చేయలేదని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, రుణాలు పొందుతున్న మహిళలు పలు వ్యాపారాలలో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రజాప్రతినిధులు,మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# ఎలాంటి ఒత్తిడిలేని ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే ఈ అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం.

**-పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క)**



ఏటూరునాగారం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న "అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని బుధవారం ఏటూరునాగారం %×ణజూ% ప్రాజెక్టు పరిధిలోని %ాూౌ% ఘనపూర్ సెక్టార్ కి సంబంధించి ఏటూరునాగారం ప్రాజెక్టు శ్రీమతి. ప్రేమలత గారి అధ్యక్షతన గిరిజన భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళాభివృద్ధి %ఱ% శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) గారు ముఖ్య అతిథిగా హాజరై అమ్మ మాట - ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన %జణూ% శ్రీమతి %జూ% ప్రేమలత గారు మాట్లాడుతూ %×ణజూ% ఏటూరునాగారం ప్రాజెక్టు పరిధిలో ప్రీస్కూల్ పిల్లల నమోదు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ది దారు సేవలు అందిస్తున్న విధానం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గత సంవత్సరం నుండి సాధించిన లక్ష్యాలను గూర్చి వివరించారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు %జణూ% చిత్రా మిశ్రా గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వినూత్న రీతిలో పాఠశాలలకు ధీటు తీర్చిదిద్దిందని, అనంతరం కాకుండా, ఎంతమంది చదువుకున్నారనే దానిపై ఆధారపడి ఉంటుందని, కావున పాఠశాలలో చెరబో ప్రతీ పిల్లవాడి అడుగు అంగన్వాడీ వైపే వేసే కృషి చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం లో 3 సం.లు నిండిన ప్రతీ బిడ్డ ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యం తో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఈ రోజు ఈ "అమ్మ మాట - అంగన్వాడీ బాట" జరుగుతుందని అన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అంగన్వాడీ టీచర్లు %ఱ% ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని పెంచడం జరిగిందని అన్నారు. నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు కావున లబ్దిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇచ్చి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్దిదారులకు అందించాలని సూచించారు. అమ్మ మాట - అంగన్వాడీ బాట పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు కూడా డబ్బులు ఆటవస్తువులతో ఆహ్లాదకర వాతావరణం లో తమ పిల్లల పూర్వప్రాథమిక విద్యను చదివించాలని కోరారు.అనంతరం కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య) లో చేరిన మరియు ఇతర అధికార యంత్రాంగం తో కలిసి 25 మంది 2 ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ, ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, ప్రాజెక్టు కార్యాలయ సిబ్బంది, అలాగే ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రీ స్కూల్ లో చేరిన పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తిప్పలు

## ఒక్కో లబ్ధిదారుడిపై రూ.2లక్షల అదనపు భారం



**హైదరాబాద్, జూన్ 12 :** ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని ప్రభుత్వం చెప్తున్నా.. ఇప్పటి ధరల ప్రకారం ఒక్కో లబ్ధిదారుడిపై రూ.2 లక్షలకుపైగా అదనపు భారం పడుతున్నది. ఉచిత ఇసుక వల్ల లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనం అరకొరగానే ఉన్నది. ఇసక రీచ్‌ల వద్ద ఉచితంగా ఇసుక ఇచ్చినా.. దాని రవాణా ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ప్రభుత్వం ఇస్తామంటున్న ఉచిత ఇసుక ఇంటి నిర్మాణ అసరాలకు సరిపోదని లబ్ధిదారులు వాపోతున్నారు. దీనికితోటు సిమెంటు, స్టీలు ధరలు మండిపోతున్నాయి. ప్రభుత్వం ఒక్కో ఇంటికి సుమారు 30 టన్నుల వరకు ఇసుకను ఉచితంగా సరఫరా చేసేందుకు ఇటీవల మార్గదర్శకాలు జారీచేసింది. దీని ప్రకారం స్థానిక తహసీల్దార్ లబ్ధిదారులకు టోకెన్ జారీచేస్తే.. దాని ఆధారంగా రీచ్‌ల వద్ద ఉచితంగా ఇసుక ఇస్తారు టన్ను ఇసుకను రీచ్‌ల వద్ద టీజీఎండీసీ రూ.400 చొప్పున విక్రయిస్తుండగా, రవాణా చార్జీలు కలుపుకొని అది హైదరాబాద్‌లో రూ.2,000–2,200 వరకు విక్రయిస్తున్నారు. వివిధ జిల్లాల్లో టన్ను ఇసుక ధర రూ.1,500 నుంచి రూ.1,800 వరకు పలుకుతున్నది. ఈ లెక్కన ప్రభుత్వం చేకూర్చుతున్న లబ్ధి కేవలం రూ.12,000 కాగా, లబ్ధిదారుడు రూ.42వేల వరకు వెచ్చించాల్సి వస్తున్నది. ఒక్కో ఇంటికి కనీసం 40 టన్నుల నుంచి 50 టన్నుల ఇసుక అవసరం కాగా, ప్రభుత్వం 30 టన్నులకు మాత్రమే టోకెన్లు మంజూరుచేయాలని నిర్ణయించింది. దీంతో మిగిలిన 20 టన్నుల ఇసుకను పూర్తి ధర, అంటే టన్నుకు రూ.1,800 చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అంటే, లబ్ధిదారుడు మరో రూ.36,000 వరకు చెల్లించి ఇసుకను కొనుగోలు చేయాలి. మొత్తం 50 టన్నుల ఇసుకకు టన్నుకు రూ.1,800 చొప్పున రూ.90 వేలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం చేకూర్చుతున్న లబ్ధి రూ.12,000 మాత్రమే కావడం గమనార్హం. అంటే, ప్రభుత్వం ఉచితంగా ఇస్తామంటున్న ఇసుకకు తోడు ఒక్కో లబ్ధిదారుడు ఇసుక కోసం దాదాపు రూ.78 వేల వరకు ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రూ.5 లక్షల్లో రూ.78 వేలు ఇసుకకే!ఒక్కో ఇంటికి ప్రభుత్వం నాలుగు దశల్లో రూ.5 లక్షల వరకు చెల్లిస్తున్నది. ఇందులో ఇసుకకే రూ.78 వేలు పోగా, మిగిలేది రూ.4,22,000 మాత్రమే. టన్ను స్టీలు ధర రూ.58 వేల వరకు ఉండగా, సిమెంటు ఒక సంచి ధర రూ.300 వరకు ఉన్నది. ఇటుక, కంకర, ఫ్లోరింగ్ బండలు, తలుపులు, కిటికీలు, కరెంటు సామాన్లు, ప్లంబింగ్ సామాన్లు తదితర నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వీటన్నింటికీ రూ.ఆరు లక్షల నుంచి రూ.ఏడు లక్షల వరకు ఖర్చవుతుందని నిర్మాణరంగ నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుతం ఒక్కో చదరపు అడుగుకు మెటీరియల్‌తో కలుపుకొని రూ.1,500 నుంచి 1,700 వరకు ఖర్చవుతుందని బిల్డర్లు వివరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి చదరపు అడుగుకు రూ.1,200 చొప్పున ఖర్చయినా 600 చదరపు అడుగుల నిర్మాణానికి రూ.7,20,000 ఖర్చవుతుందని చెప్తున్నారు. ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షలు ఇచ్చినా లబ్ధిదారు తన చేతినుంచి రూ.2.2 లక్షలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్టీలు, సిమెంటు కూడా ఉచితంగా అందించి అప్పులపాలు కాకుండా తమను ఆదుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## 90 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం..

# యాచారంలో దారుణం



**యాచారం, జూన్12** : హైదరాబాద్ శివారు యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. బుధవారం అర్ధరాత్రి 90 ఏళ్ల వృద్ధురాలిపై దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు. సీఐ నందీశ్వర్ రెడ్డి కథనం ప్రకారం.. యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో 90 ఏళ్ల ఓ వృద్ధురాలు బుధవారం అర్ధరాత్రి తన ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో కొంతమంది దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు. మద్యం మత్తులో ఆమెపై దాడికి ఒడిగట్టారు. ఈ క్రమంలో ఆమె ప్రతిఘటించడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం తెల్లవారుజామున చుట్టుపక్కల వారు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆరా తీశారు. అనంతరం వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వృద్ధురాలిపై అత్యాచారానికి ఒడిగట్టిన నిందితులను పట్టుకునేందుకు పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను గ్రామస్తులు కోరారు.

# 380 రాజన్న కోడెల పంపిణీ



**వేములవాడ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి గోశాలలోని కోడెల పంపిణీ కొనసా గుతుంది. కలెక్టర్ సందీప్‌కు మార్ఝా ఆధ్వర్య ంలో బుధవారం అర్హులైన రైతులకు కోడెలను పంపిణీ చేశారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న రైతుల ధ్రువపత్రాలను పరిశీలించి అనంతరం 380 కోడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న కోడెలను పొందిన రైతులు కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. వ్యవసాయ పనులకు మాత్రమే కోడెలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులు పొందిన కోడెలు పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు క్షేత్రస్థాం యిలో పర్యటిస్తే కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని చెప్పారు. జిల్లా వ్యవసాయాధికారి, పశువైద్యాధికారితో పాటుగా ఆలయ అధికారులు ఉన్నారు.

# మక్తల్‌లో మరో రోడ్డు ప్రమాదం.. ఒకరికి గాయాలు



**మక్తల్, జూన్ 12:** జాతీయ రహదారి 167 పై భారీ రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన మరువకముందే గంటన్నర వ్యవధిలో మరో యాక్సిడెంట్ జరిగింది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాచ్వార్ గ్రామ సమీపంలో కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మక్తల్ మండలం రామసముద్రం గ్రామానికి చెందిన వీరేశ్ అనే యువకుడు తన సొంత ఏపీ 22 ఏక్యూ 3735 నెంబర్ గల కారులో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో జక్లేర్ గ్రామం నుంచి మక్తల్‌కు వెళు_న్నాడు. ఈ క్రమంలో జాతీయ రహదారి 167పై రాయచూర్ వైపునకు వెళ్తున్న ఓ లారీ(%+07ఖ% 5566)ని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం భారీగా దెబ్బతిన్నది. కారు నడుపుతున్న వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా, వర్షం పడుతుండటంతో కారు బ్రేకులు పడకపోవడం వల్లే అదుపుతప్పి లారీని ఢీకొట్టినట్లు తెలుస్తోంది.కాగా, బుధవారం తెల్లవారుజామున మక్తల్ సమీపంలో జాతీయ రహదారి 167 పై లారీని వెనుక నుంచి ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో 18 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన దుర్గమ్మ ట్రావెల్స్ వోల్వో బస్సు 29 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయల్దేరింది. గురువారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో మక్తల్ మండలం నర్సిరెడ్డిపల్లి, జక్లేర్ గ్రామాల శివారులోని జాతీయ రహదారి 167 పై లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం మొత్తం ధ్వంసమైంది. ప్రమాదం గురించి సమాచారం తెలియగానే పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడ్డ 18 మందిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఎస్సై భాగ్యలక్ష్మీ రెడ్డి తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఏడు మందిని రాయచూర్, మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రులకు తరలించామని పేర్కొన్నారు.

## : సూర్యాతండాలో ఇందిరమ్మ

# ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరకొండ రూరల్, జూన్ 12 :** దేవరకొండ మండలంలోని సూర్యాతండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. అలాగే బాన్య బావోజితాండాలో ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సూర్యాతండలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, ఎంపీడీఓ డానియల్, హౌసింగ్ డీఈ నాగేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచులు నారాయణ, నర్య నాయక్, శివయ్య, జగన్, లచ్చిరామ్, యాదయ్య, మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు, పంచాయతీ కార్యదర్శి పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు

# ప్రత్యేక చర్యలు చేపడతాం : జిల్లా ఎస్పీ



**మక్తల్, జూన్ 12 :** మక్తల్ మండల పరిధిలోని బొందలకుంట గ్రామ స్టేజి సమీపంలో జాతీయ రహదారి 167పై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాద ఘటనాస్థలాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం గురువారం ఉదయం పరిశీలించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించి వారిని సురక్షితంగా వారు వీళ్లకు చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించారు.అనంతరం ఎస్పీ యోగేష్ గౌతం విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారుజామున 165 జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వచ్చిన వోల్వో బస్సు ఢీకొనడం వల్ల, అందులో ప్రయాణిస్తున్నటువంటి 18 మంది ప్రయాణికులకు గాయాలు కావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. బొందలకుంట గ్రామ స్టేజీ సమీపంలో జాతీయ రహదారి 167పై హైదరాబాద్ వైపు వెళ్తున్నటువంటి లారీ రిపేరు నిమిత్తం రోడ్డు పై ఆగి ఉన్నందువల్ల, జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు లారీని గమనించి అక్కడ కోన్స్ అడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ నుండి ప్రయాణికులను తీసుకొని హైదరాబాద్ వైపు వెళ్తున్నటువంటి వోల్వో బస్సు డ్రైవర్ వేగంగా నిర్లక్ష్యంతో డ్రైవ్ చేయడం వల్ల జాతీయ రహదారిపై యాగి ఉన్న లారీని వెనుక భాగంలో ఈ కొట్టడం వల్ల ప్రమాదం సంభవించిందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారన్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు రెండు కాళ్లు విరగడంతో పాటు మరొక ఐదు మందికి కాళ్లు ఫ్యాక్చర్స్ కావడం జరిగిందన్నారు. మిగతా వారికి స్వల్ప గాయాలు కావడం జరిగిందని ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులందరికీ మెరుగైన చికిత్స అందించాలని వారిని రాయచూర్, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాల ఆసుపత్రులకు తరలించడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.నారాయణపేట జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి, ఎక్కడికక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ తరపున జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సూచించారు. అనుకోకుండా అక్కడక్కడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని పూర్తిస్థాయిలో నివారించడానికి తగిన చర్యలు త్వరలోనే తీసుకు రావడం జరుగుతుందన్నారు.నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం పెద్ద చింతకుంట నుండి కృష్ణ బ్రిడ్జి వరకు నిరంతరం హైవే పెట్రోలింగ్ జరుగుతూనే ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. జాతీయ రహదారిపై ఏదైనా సాంకేతిక లోపంతో వాహనాలు ఆగితే హైవే పెట్రోలింగ్ పోలీసులు అట్టి వాహనాలను సైడ్‌కు జరిపి నిలిపే విధంగా చర్యలు చేపడుతున్నారని సూచించారు. పెద్ద చింతకుంట, దండు క్రాస్ రోడ్, తోపాటు తదితర ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలించడం జరిగిందని సూచించారు. జాతీయ రహదారిపై ప్రయాణం చేసే వాహనదారులు సాధ్యమైనంత వరకు రోడ్డుపై వాహనాలను నిలుపుకోరాదని సూచించారు. అత్యవసర సమయంలో వాహనాలకు రిపేర్ అయి రోడ్డుపై నిలబడితే తగిన సూచికలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ వెంబడి మక్తల్ సీఐ రాంలాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించండి :

# అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్



**కొత్తగూడెం అర్బన్, జూన్ 12 :** బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని, బాల కార్మికులుగా ఎవరూ మిగిలిపోకూడదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆయన గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా ప్రదేశంలో ఉండవద్దని, బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉండేలా అధికారులకు ఆదేశిం చారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బాలల పరిరక్షణ అధికారి హరి కుమారి, డీసీపీయూ యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు, ఎయిడ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ వి.రాజేశ్ పాల్గొన్నారు.

## కెసిఆర్ కట్టిన కాళేశ్వరం కూలింది – ప్రభుత్వానికి అప్పు మిగిలింది : కోదండరామ్




**హైదరాబాద్ -** లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణను ఎదుర్కోవడంలో ఎలాంటి తప్పులేదని తెలంగాణ జనసమితి (టి.జె.ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రజా సొమ్ము ఖర్చు చేసినప్పుడు, కమిషన్ ముందు హాజరై వివరణ ఇవ్వడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణకు హాజరు కావడంపై కొందరు రాద్ధాంతం చేయడం సమంజసం కాదని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు..“తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయి, రాష్ట్రానికి అప్పు మాత్రం మిగిలింది” అని వ్యాఖ్యానించారు. కమిషన్ ముందు హాజరై వాస్తవాలు వెల్లడించడం కేసీఆర్ బాధ్యత అని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యలను వింటోందని, గత ప్రభుత్వ హయాంలో అలాంటి అవకాశం కూడా దొరకలేదని కోదండరాం అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. “తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే. రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జన సమితి కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

## సముద్రాల కుమార్ సతీమణికి గొంగిడి సునీత పరామర్శ



**ఆలేరు టౌన్, జూన్ 12, :** ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, వ్యాపారవేత్త సముద్రాల కుమార్ సతీమణి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకుని ఇటీవల ఇంటికి వచ్చింది. విషయం తెలిసిన ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశ్, ఉపాధ్యక్షుడు బింగి రవి, పంతం కృష్ణ, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, ఎండీ ఫయాజ్, కటకం బాలరాజ్, బాసని ప్రశాంత్ పాల్గొన్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం : ఆర్డీఓ వేణుమాదవ్‌రావు

**పెన్‌పహాడ్, జూన్ 12 :** భూ సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్డీఓ వేణుమాదవ్‌రావు అన్నారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం ధూపహాడ్ గ్రామంలో గురువారం తాసీల్దార్ లాలూ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. రు. సూర్యాపేట జిల్లా పెన్ఎరెవెన్యూ సదస్సును ఆయన ఆకస్మికంగా తనఖీపలువురి రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర రెవెన్యూ సిబ్బంది మీకు అండగా ఉంటూ, మీ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.రేషన్ దుకాణం తనిఖీ ధూహాడ్ గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పీడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా,స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రు. భూ భారతి చట్టం ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి, ఏఆర్ఐ అజీజ భేగం, సీనియర్ అసిస్టెంట్ రాధ పాల్గొన్నారు

# గన్ తో బెదిరించి ఐదు లక్షలతో ఉడాయించాడు.. కొంపల్లి లో ఘరానా దొంగతనం

**కుత్బుల్లాపూర్, జూన్12:** హైదరాబాద్‌లోని కొంపల్లిలో ఘరానా దొంగతనం జరిగింది. కిరాణాషాపులోకి వెళ్లిన ఓ దుండగుడు గన్ చూపించి.. రూ.5లక్షల నగదు, సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లాడు. కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న లక్ష్మీ కిరణ జనరల్ స్టోర్ లో ఈ దొంగతనం జరగడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన మోటూరి సాయిబాబా కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం వైపునకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న లక్ష్మీ కిరాణా జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి అమ్మకాల ద్వారా వచ్చిన రూ.5లక్షల నగదుతో పాటు సెల్‌ఫోన్‌ను బ్యాగులో పెట్టుకుని షాపు మూసివేసేందుకు సిద్ధమయ్యాడు. ఇంతలో అకస్మాత్తుగా స్కూటీపై వచ్చిన ఇద్దరు ఆగంతకులు హెల్మెట్ ధరించి, ముఖానికి మాస్క్ పెట్టుకుని షాపులోకి వచ్చారు. షాపు యజమాని దగ్గరకు వెళ్లి గన్ చూపించి బెదిరించి, అతని వద్ద ఉన్న నగదు బ్యాగును లాక్కొని వెళ్లాడు. ఈ క్రమంలో షాపులో పనిచేస్తున్న సేల్స్‌బాయ్ పర్వేజ్ వారిని అడ్డుకోబోయాడు. కానీ వారి నుంచి తప్పించుకుని



బయటకు వెళ్లాడు. అప్పటికే మరోవ్యక్తి షాపు బయట బైక్‌పై రెడీగా ఉండటంతో ఇద్దరూ కలిసి మున్సిపల్ కార్యాలయం వైపునకు పరారయ్యారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు గతంలో ఇదే షాపులో 10 లక్షల విలువచేసే సిగరెట్ ఇతర వస్తువుల అపహరణం ఇదే షాపులో గతంలోనూ ఓ దొంగతనం జరిగింది. దాదాపు రూ.10 లక్షల విలువ చేసే వివిధ రకాల వస్తువులతో పాటు సిగరెట్ డబ్బాలను ఎత్తుకెళ్లారు. రాత్రి షాపు ముందు డీసీఎం వాహనం నిలిపి గుట్టు చప్పుడు కాకుండా వస్తువులతో హుడాయించిన సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఇదే ప్రాంతంలో వరుస దొంగతనాలు, సెల్ ఫోన్లు, పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు దొంగలింపబడ్డాయని స్థానికులు చెప్పడం చర్చనీయాంశంగా మారింది.వరుస సంఘటనలతో ఉలిక్కిపడుతున్న కొంపల్లి ప్రజలుకొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజుల నుంచి వరుసగా దొంగతనాలు, మర్డర్, ఇతర వ్యవహారాలు జరగడం పట్ల స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దొంగతనం జరిగిన షాపు సమీపంలో ఉన్న వెనకాల వీధిలో సాయంత్రం సమయంలో మార్కెట్లో మర్డర్ జరగడం విదితమే. కాగా నిత్యం ప్రజలు, వ్యాపారస్తులు, కూలీలతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ వరుసల సంఘటనలు జరగడం పట్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటి వరుస సంఘటనలు జరగడం పట్ల పోలీస్ యంత్రాంగం నిఘా పూర్తిగా విఫలం చెందిందని స్థానికులు మండిపడుతున్నారు.

## 24 గంటల్లో 117 కొత్త కేసులు నమోదు

# మూడు మరణాలు

**ఢిల్లీ** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత 24 గంటల్లో 117 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7,154కి ఎగబాకింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం .. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,165 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,281 కేసులు, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 731, మహారాష్ట్రలో 615 కేసులు, కర్ణాటకలో 467, ఉత్తరప్రదేశ్‌లో 231, ఉత్తరప్రదేశ్‌లో 227 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో మూడు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఒకరు మరణించారు. దీంతో



ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 77కి ఎగబాకింది. ఇక ఇప్పటి వరకూ 9,556 మంది కరోనా నుంచి కోలుకున్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి: చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి

**మహబూబాబాద్, జూన్ 12:** బడీడు పిల్లలను బడులు చేర్పించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి నెహ్రూ సెంటర్ వరకు ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు న్యాయమూర్తుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను ప్రతి ఒక్కరిని బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నేటి బాలలే



రేపటి పౌరులని బాలలు చదువుకుంటేనే దేశ భవిష్యత్తు మంచిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులను పనులకు పంపకుండా బడులకు పంపించాలని అప్పుడే విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంది ప్రగతికి దోహదపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు ఐసీడీఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు..

# ముగ్గురు యువకుల మృతి



**-నలుగురికి తీవ్ర గాయాలు.. రంగారెడ్డి జిల్లా యాచారంలో ఘటన**

**యాచారం, మూసాపేట,**
స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణమైన యువకులు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రా వెల్స్ బస్సు ఢీకొనడంతో ముగ్గురు మరణించ ~గా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మహ బూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండకు చెందిన వాస సాయితేజ, పవన్‌కుమార్, రాఘవేందర్, శివకుమార్‌గౌడ్, సాయికుమార్, మేకల సందీప్, శివకుమార్ స్నేహితులు, దాయాదులు. వీరంతా హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే, తమ స్నేహితుడు వాస శివకుమార్ పుట్టినరోజు వేడుకల కోసం వీరంతా మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ సమీపంలోని వైజాగ్‌కాలనీకి వెళ్లారువేడుకల అనంతరం తిరిగి వస్తుండగా అర్ధరాత్రి యాచారం మండలం మాల్ వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో కారులోని ఏడుగురిలో సాయితేజ(24), పవన్‌కుమార్ (26), రాఘవేందర్ (22) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఒకరైన పవన్ కుమార్(26)కు భార్య వరలక్ష్మి, కుమార్తె దీక్షిత(1), తల్లిదండ్రులు ఉన్నారు. కాంక్రీట్ మిషన్ ఆపరేటర్‌గా పని చేసే పవనే ఆ కుటుంబానికి ఆధారం. పవన్ భార్య వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. ఇక, సాయితేజ డ్రైవర్‌గా, రాఘవేందర్ కోళ్ల పరిశ్రమలో పని చేస్తున్నారు.

# మహిళకు షాకిచ్చిన స్నేహితురాలు.. బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి పర్సు చోరీ

**హైదరాబాద్** ఉద్యోగం చేసే ఇద్దరు మహిళలు ఒకే ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. గదిలో బీరువా లేకపోవడంతో ఓ మహిళ తన నగలను పర్సులో పెట్టి పనిమీద వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి తిరిగొచ్చేసరికి నగలు పర్సు మాయం కావడంతో ఆమె షాకైపోయింది. తనతో పాటు ఉంటున్న మహిళ, ఆమె బాయ్‌ఫ్రెండ్ కారణమని భావించి చివరకు పోలీసులను ఆశ్రయించింది. నగరంలోని వెంగళరావు నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే..శైలజ అనే మహిళ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో పనిచేస్తుంటుంది. ఎల్లారెడ్డిగూడ లోని అద్దె గదిలో ఉంటోంది. శైలజ తోపాటు అదే




గదిలో కలిసి ఉంటున్న సౌభాగ్య అనే మరో మహిళ కూడా ఉంటోంది. అద్దె గదిలో బీరువా లేకపోవడంతో శైలజ తన మంగళసూత్రం, చెవి కమ్మలు, గాజులు, చంద్రహారం, నల్లపూసల దండ, కొంత డబ్బును పర్సులో ఉంచి ఉద్యోగానికి ఇటీవల వెళ్ళింది.ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సౌభాగ్య తన బాయ్‌ఫ్రెండ్‌ను ఇంటికి పిలిపించుంది. ఆ తరువాత సాయంత్రానికి ఇంటికి వచ్చిన శైలజ తన పర్సు కనిపించకపోవడంతో షాకైపోయింది. సౌభాగ్య, ఆమె బాయ్ ఫ్రెండ్‌లే ఈ చోరీకి పాల్పడి ఉంటారని భావించిన శైలజ చివరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# బడి గంట మోగింది ఆట..పాటలకు ఇక సెలవు

**కరీంనగర్ టౌన్,** వేసవి సెలవులతో ఇన్నాళ్లు ఎంజాయ్ చేసిన పిల్లలు ఇకపై పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేందుకు ఇప్పటికే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి బడీడు, బడిమానేసిన పిల్లలను, కొత్త విద్యార్థులను చేర్పించే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. మరోవైపు ప్రైవేట్ పాఠశాలల్లో జూన్ 1 నుంచి ప్రవేశాలు తీసుకుంటున్నారు. ప్రతియేడు మాదిరిగానే ఈ విద్యాసంవత్సరంలోనూ జూన్ 11 వరకు వేసవి సెలవును ప్రకటించిన ప్రభుత్వం 12వ తేదీ గురువారం నుంచి పాఠశాలల పునః ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి 4.15 వరకు పనిచేస్తాయి. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు హైస్కూల్స్ పనివేళలుగా ప్రభుత్వం ప్రకటించింది.ఫ అమ్మ ఆదర్శ బడులకు నూతన హంగులురాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అవసరమైన



నిర్మాణాలను చేపట్టింది. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి మిగిలిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చక్కటి ఫర్నీచర్, మంచినీటి సౌకర్యం, విద్యుద్దీకరణ, భవనాల మరమ్మతులు, రంగులు వేయడం వంటి వాటితో నూతన హంగులతో భవనాలను తీర్చిదిద్దుతుంది. ఇప్పటికే ఈ పనులు జిల్లాలో దాదాపు పూర్తయ్యాయి. జిల్లాలో 651 ప్రభుత్వ పాఠశాలలు, 11 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. నేడు అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం– ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాఠశాలలను ఆకర్షణీయంగా అలంకరించాలి. పండుగ వాతావరణం కల్పించి విద్యార్థులతో కలిసి రంగోళి కార్యక్రమం నిర్వహించాలి.–తల్లిదండ్రులు,కమిటీలను ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పూర్తి చేసిన పనులపై అవగాహన కల్పించాలి.–ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలి.–పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్కులు, యూనిఫామ్, షూస్ పంపిణీ చేయాలి.– గత విద్యాసంవత్సరంలో చదువులు, క్రీడలు, ఇతర రంగాల్లో రాణించిన విద్యార్థుల విజయగాథలను వివరించడంతోపాటు ఆ పిల్లల తల్లిదండ్రులను అభినందించాలి.

## శత్రుదేశ డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు..

# వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం

**ఉక్రెయిన్** పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తో ంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది.ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించ



నున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

# ట్రాఫిక్ ఉల్లం'ఘనులు'.. హైదరాబాద్ పోలీస్ వాహనాలపై 17 వేల చలాన్లు పెండింగ్‌లో..


**హైదరాబాద్** రూల్స్ పెట్టేది సామాన్యుల కోసం.. మా కోసం కాదు అన్నట్లుంది నగరంలో పోలీసుల తీరు. సామాన్యులకు ట్రాఫిక్ నియమని బంధనల గురించి వివరించి.. వాటిని పాటించేలా చూడటమే కాక.. ఉల్లంఘిస్తే భారీ మొత్తం చలాన్లు విధించే పోలీసులు.. తమ విషయానికి వచ్చేసరికి ఈ రూల్స్ మాకు వర్తించవు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వాహనాలకు సంబంధించి ఏ చిన్న డాక్యుమెంట్ లేకపోయినా, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినా భారీగా జరిమానా విధించే అధికారులు తాము మాత్రం వాటికి మినహాయింపు అంటున్నారు. హైదరాబాద్ పోలీసు వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చూస్తే.. దిమ్మతిరిగి పోవాల్సిందే. వేల చలాన్లు పెండింగ్‌లో ఉండగా వీటి విలువ కోటి రూపాయల పైమాటే అని



తెలుస్తోంది. మరి వీటిని ఎవరూ చెల్లించాలి.. మాఫీ చేస్తారా అంటే..హైదరాబాద్ పోలీసు వాహనాలపై ఏకంగా 17, 391 చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక పెండింగ్ చలాన్ల మొత్తం అక్షరాల 69, 67, 885 రూపాయలు. ఇది ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు నమోద యిన చలాన్లు, జరిమానా వివరాలు. హైదరాబాద్ ట్రాఫిక్ మెన్‌గా గుర్తింపు పొందిన లోకేందర్ సింగ్.. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా.. ఈ అంశం వెలుగులోకి వచ్చిం ది. పైగా వీటిల్లో కొన్ని చలాన్లు 2017 నుంచి పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది.ఇక్కడ మరో ఆసక్తికర అంశం ఏంటంటే.. మోటార్ వాహనాల చట్టం 2019లోని సెక్షన్ 210 ప్రకారం, నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులే.. వాటిని ఉల్లంఘిస్తే, వారికి రెండు రెట్లు జరిమానా విధించవ చ్చని పేర్కొంది. ఈ ప్రకారం చూసుకుంటే పోలీసు శాఖకు రూ. 1.36 కోట్లు వరకు జరిమానా తప్పదని అర్థం అవుతోంది.

## షికాగోలో ఐస్ వ్యతిరేక ఆందోళనలు..

# నిరసనకారులపైకి దూసుకెళ్లిన కారు.



**షికాగో** లో అక్రమ వలసదారుల అరెస్టులకు వ్యతిరేకంగా లాస్ ఏంజిలిస్‌లో ప్రారంభమైన నిరసనలు దేశవ్యా ప్తంగా విస్తరించాయి. వలసల పట్ల అధ్యక్షుడు ట్రంప్ చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా గత ఐదు రోజులుగా వేలాదిగా జనం వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొంటున్నారు. ఆస్టిన్, న్యూయార్క్, షికాగో, సియాటెల్, డాలస్, కెంటకీ, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో, డాలస్, బోస్టన్, పోర్ట్‌ల్యాండ్, ఫిలడెల్ఫియా, సియాటెల్, అట్లాంటా, లాస్ వెగాస్ తదితర నగరాల్లో నిరసనకారులు ఐస్ దాడులకు వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్నారు. ప్రస్తుతం ఈ నిరసనలు అమెరికా వ్యాప్తంగా విస్తరించి తీవ్ర రూపం దాల్చాయి .షికాగోలో వెయ్యి మందికి పైగా నిరసనకా రులు పెద్ద ఎత్తున కవాతు నిర్వహించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారు. దేశ బహిష్కరణ చర్యలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అక్కడ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఈస్ట్ మన్రో స్ట్రీట్‌లో నిరసలను తెలుపుతున్న వారిపైకి ఓ కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో 66 ఏళ్ల మహిళ తీవ్రంగా గాయపడ్డారు.

# బెంగాల్‌లో హింస.. 40 మంది అరెస్టు

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగనాస్ జిల్లాలో హింస చోటుచేసుకున్నది. రెండు వర్గాల ప్రజలు విధ్వంసానికి దిగారు. మిటాబ్రుజ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రబీంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న మహేస్తల ప్రాంతంలో నిర్మించిన శివాలయాన్ని కొందరు ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న ఆక్రమిత ప్రాంతంలో కొందరు షాపులు ఏర్పాటు చేయడంతో గొడవ జరిగింది. వివాదాస్పద భూమి విషయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. రెండు వర్గాల ప్రజలు రాళ్లు రువ్వుకున్నారు. ఓ మోటారు సైకిల్‌కు నిప్పుపెట్టారు. ఘర్షణలను అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు గాయపడ్డారు.మహేస్తల హింసకు చెందిన కేసులో బెంగాల్ పోలీసులు ఇప్పటి వరకు 40 మందిని అరెస్టు చేశారు. ప్రస్తుతం పరిస్థితి



అదుపులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ హింసకు చెందిన ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి తన ఎక్స్ అకౌంట్‌లో ఈ హింసపై స్పందిం చారు. ఆయన ఓ వీడియోను పోస్టు చేశారు. మహేస్తలలోని వార్డు నెంబర్ 7లో శివాలయాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ ఆధీనంలో ఉన్న భూమిని అల్లరిమూకలు ఆక్రమించినట్లు పేర్కొన్నారు. ఆలయం వద్ద హిందువుల షాపులను, తులసీ కోటను ధ్వంసం చేశారని ఆరోపించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన.. చందానగర్‌లో సెల్లార్లు, ఇండ్లలోకి చేరిన వరదనీరు

**కొండాపూర్/శేరిలింగంపల్లి, జూన్ 12 :** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి చందానగర్ ప్రధాన రహదారిలోని సెల్లార్లు నీటమునిగాయి. వేముకుంటలోని పలు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. దీంతో ప్రలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ, వరద నీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడం వల్లే ఇలా ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభానికే పరిస్థితులు ఇలా ఉంటే.. ముున్ముందు ఎలా ఉండబోతుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. శేరిలింగంపల్లిలో రహదారులు జలమయం.. నిలిచిపోయిన రాకపోకలు శేరిలింగంపల్లిలో పలు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఇక్కడి పలు ప్రాంతాలు వరదనీటితో నిండిపోయాయి. ప్రధానంగా శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో భారీగా వరద నీరు వచ్చి చేరింది. బ్రిడ్జికి ఇరువైపులా వరద నీరు ముంచెత్తడంతో పూర్తిగా ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పాపిరెడ్డి కాలనీ రాకపోకలు సైతం నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగంపల్లి తారా నగర్ పాపిరెడ్డి కాలనీ ప్రాంతాల ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో పాటు లింగంపల్లి మెహదీపట్నం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున వరద నీరు చేరింది. డోయాన్స్ కాలనీ




సమీపంలో పెట్రోల్ బంకు, ప్రధాన రహదారిపై మోకాళ్ళ లోతు వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. లింగంపల్లి వైపు నుంచి గచ్చిబౌలి మాదాపూర్ ఐటీ కారిడార్ లకు వెళ్లే ఐటీ ఉద్యోగులు, గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఇక్కడి వాహనదారులను హైడ్రా దారి మళ్ళించారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు ఇదిలా ఉంటే.. ఉత్తరప్రదేశ్ నుంచి పశ్చిమ బంగాళాఖాతం వరకు కొనసాగిన ఆవర్తన ద్రోణి బలహీన పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఉత్తరాంధ్ర, కోస్తా సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఈనెల 17వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. బుధవారం భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాతోపాటు ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసినట్టు వెల్లడించింది. గురు, శుక్ర, శని, ఆదివారాల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని వివరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. రాబోయే 48 గంటలు ఆకాశం మేఘావృతమై ఉండి, హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షంతోపాటు, ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. 24 గంటల్లో భద్రాది కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో అత్యది ,కంగా 8.22 మి.మీ వర్షపాతం నమోదైనట్టు తెలిపింది. ఈఏడాది 30% లోటు వర్షపా తంనైరుతి రుతుపవనాలు ప్రవేశించిన మొదటి పది రోజుల్లో కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహ బూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ-గద్వాల, వికారాబాద్, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల్లో అత్యంత లోటు వర్షపాతం నమోదైనట్టు తెలిపింది. మహబూబాబాద్, నాగర్‌క ర్నూల్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, సిద్దిపేట, జనగాం, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని పేర్కొన్నది. జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాగా, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో అత్యంత అధిక వర్షపాతం నమోదైనట్టు వెల్లడించింది.

# రైల్లో ప్రసవం.. తల్లీ బిడ్డ క్షేమం



**బాసర, జూన్ 12 :** కాచిగూడ - నగర్సోల్ రైల్లో బాసర రైల్వేస్టేషన్ వద్ద మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటన గురు వారం బాసర రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహారాష్ట్రలోని ధర్మబాద్ మండలం కర్నెల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరి (32) నిజామా బాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మహా రాష్ట్ర లోని కర్నేల్లి గ్రామానికి వెళ్ళడానికి నిజామాబాద్ లో కాచిగూడ నాగర్సోల్ రైలు ఎక్కింది. రైల్లో పురిటి నొప్పులు అధికమవ్వడంతో బాసర రైల్వే స్టషన్ అధికారులను కుటుంబ సభ్యులు అప్రమత్తం చేశారు. దీంతో రైల్వే పోలీస్ సురేష్, స్టేషన్ మేనేజర్ రవీందర్ వెంటనే స్పందించి స్థానిక అంబులెన్స్ కు కాల్ చేసి 108 అంబులెన్స్ లో బైంసా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్సు పైలెట్ నవీన్ తెలిపారు. సకాలంలో స్పందించిన రైల్వే అధికారులకు, సిబ్బందికి, ప్రయాణికులకు దంపతులు అభినందనలు తెలిపారు.

# ఘోర ప్రమాదం.. అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానం



**గుజరాత్** రాష్ట్రం అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. మేఘానిలో ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన నిమిషాల్లోనే సివిల్ ఆసుపత్రి సమీపంలో జనావాసాలపై విమానం కూలినట్లు జాతీయ మీడియా పేర్కొం టోంది. ప్రమాద సమయంలో విమానంలో 133 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం అనంతరం ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించింది. విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ప్రసంగించాలని పిలుపు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం అందింది. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025లో ప్రసంగించేందుకు రావాలని ఆహ్వానించారు. ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది. ‘ భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్’ అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది. భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో తన విలువైన అభిప్రాయాలను తెలియజేసేందుకు రావాలని కేటీఆర్‌కు ఫోరమ్ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్ సిద్ధార్థ్ సెథీ ఆహ్వాన లేఖ పంపించారు. “భారతదేశ అభివృద్ధికి మీరు చూపించిన మార్గదర్శకత, టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడుల వృద్ధికి మీరు తీసుకున్న చర్యలు అంతర్జాతీయ



వేదికపై యువతకు ప్రేరణ కలిగిస్తాయి” అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే ఈ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ‘భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు’ అనే ప్రధాన అంశంపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అభివృద్ధి దిశగా అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై ఆయన ప్రసంగించనున్నారు.

# లింగ వ్యత్యాసం. పడిపోయిన భారత్ స్థానం




**న్యూఢిల్లీ:** జెండర్ గ్యాప్‌లో ఇండియా ర్యాంక్ చాలా తక్కువగా ఉంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ రిపోర్టు ప్రకారం 131 స్థానంలో ఇండియా నిలిచింది. లింగ వ్యత్యాసం మరింత పెరిగినట్లు రిపోర్టు స్పష్టం చేసింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో 148 సభ్యదేశాలు ఉన్నాయి. దాంట్లో భారత్ 131 స్థానంలో నిలిచింది. గత ఏడాది నుంచి ఇప్పుడు రెండు స్థానాలు పడిపోయింది. సమానత్వం ఇండియాలో కేవలం 64.1 శాతమే ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. దక్షిణాసియా దేశాల్లో ఇండియాదే అత్యల్ప స్థానం అని పేర్కొన్నారు. గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టును గురువారం రిలీజ్ చేశారు. గత ఏడాది లింగ వ్యత్యాసం రిపోర్టులో ఇండియా 129వ స్థానంలో ఉన్నది. నాలుగు కీలకమైన అంశాల ఆధారంగా గ్లోబల్ జెండర్ గ్యాప్ విశ్లేషణ చేస్తారు.

# బస్సు డిపో పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం :** ఏటూరు నాగారంలో బస్సు డిపో పనులకు గురువారం పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఏటూరునాగారంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలనే చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. ఇక్కడ బస్సు డిపో నిర్మాణం కోసం రూ.7 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ములుగు, మంగపేటలో బస్టాండ్ నిర్మాణం చేపట్టడంతో పాటు గట్టమ్మ వద్ద కూడా బస్టాండ్ నిర్మిస్తామని తెలిపారు. బస్సు డిపో నిర్మాణ పనులు త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను సీతక్క ఆదేశించారు. వచ్చే మేడారం జాతర నాటికి బస్సు డిపో పనులు పూర్తి చేసి రవాణా శాఖ మంత్రిచే ప్రారంభించాలని సూచించారు. జాతరకు బస్సులు నడపాలని సూచించారు. ములుగు కంటే ఏటూరునాగారంలోని బస్సు డిపో ఏర్పాటు చేస్తే మారుమూల ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని సూచించారు. జాతర వచ్చే ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో మేడారం చేరుకుని దర్శనం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ ..నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు 5000 మంజూరు చేశారని, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయినప్పటికీ ఐటీడీఏను దృష్టిలో పెట్టుకుని మరొక 1500 అదనంగా మంజూరు చేసినట్లు తెలిపారు. మూడు విడుతలుగా ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, ఏఎస్పీ శివ ఉపాధ్యాయ, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, డి ఆర్ డి ఓ సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఆర్టీసీ ఆర్ఎం విజయభాను, డిప్యూటీఆర్ ఎం కిరణ్, చీఫ్ ఇంజినీర్ భాస్కర్,ఐటిడిఏ ఏపీవో వసంతరావు, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, స్థానిక నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వసంత, శ్రీనివాస్, గుడ్ల దేవేందర్, వావిలాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు కూల్చివేత పనులు ప్రారంభం

**మంచిర్యాల, జూన్ 12 ) :** మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ) పట్టణ ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు, పట్టణ సుందరీకరణ పనులకు చర్యలు చేపట్టారు. రోడ్డు విస్తరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయ సముదాయ భవనాన్ని తొలగించేందుకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించినట్లు పాత్రికేయుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రకటించారు. దీంతో పట్టణంలోని గంగారెడ్డి రోడ్డులో విశ్వనాథ ఆలయ సముదాయ షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని కూల్చివేసే ప్రక్రియ ప్రారంభమైంది. గత కొన్ని నెలలుగా రోడ్డు విస్తరణ పనులకు అంతరాయం వాటిల్లగా.. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన అనుమతి వలన తిరిగి




ప్రారంభమైన పనులతో నూతన అభివృద్ధి జరుగుతుందని పట్టణ ప్రజల ఆశలు చిగురుస్తున్నాయి. విద్యాభ్యాసం చేసిన పాఠశాల రుణం తీర్చుకున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల శాసనసభ్యులుగా రెండుసార్లు పరాపజయం పొంది చివరిగా మూడో ప్రయత్నంలో విజయం సాధించి మంచిర్యాల నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. అయితే ఎమ్మెల్యే హెూ దాలో మొదటిసారిగా లక్షెట్టిపేట కు వెళ్లినటువంటి సంద ర్భంలో ఆయన మాట్లాడుతూం బాల్యంలో చదువుకున్నటు వంటి లక్షెట్టిపేట ప్రభుత్వ పాఠశాల భవనాన్ని పునరుద్ధరిస్తానని మాటిచ్చారుఇచ్చిన మాట చొప్పున ఏడాది గడవకముందే ప్రభుత్వ పాఠశాల భవనాన్ని సుందరీకరణ పనులు జిల్లా కలెక్టర్ సహకారంతో గురువారం ఉదయం ప్రారంభించారు. పూర్వం ఎమ్మెల్యేతో విద్య అభ్యసించిన టువంటి స్నేహితులతో కలిసి పాల్గొని ఉత్సాహంగా సంతోషాని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ప్రజలు ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాల భవనాన్ని అభివృద్ధి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# ఎరువుల కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులు.. పట్టించుకోని అధికారులు

**బజార్ హత్నూర్ :** మండలంలోని రైతులు ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక పక్క వానకాలం సీజన్‌లో విత్తనాలు విత్తు కోవడం ప్రారంభం కావడంతో ఎరువులు అవసరమైన రైతులు దుకాణాల చుట్టు యూరియా, డీఏపీ మందుల కోసం పాకులాడుతున్నారు. మండలంలో యూరియా, డీఏపీ కొరత తీవ్రంగా ఉండడంతో గురువారం ఉదయం 6 గంటల నుంచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు పెద్ద సంఖ్యలో ఎరువుల కోసం పడిగాపులు కాశారు. రానున్న రోజుల్లో ఎరువుల కొరత ఎక్కువగా ఉంటుందన్న ప్రచారంతో ఇప్పటి నుంచే రైతులు



ఎరువులు తీసుకోని పెట్టుకుందాం అంటే ముందు నుంచే అంతంత మాత్రన ఎరువులు మండలానికి రావడం తో నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మండలంలో ఎరువుల కొరతను ఆసరాగా తీసుకున్న కొందరు దళారులు బ్లాక్‌లో మూడు వేల వరకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వంలో పండించిన పంట అమ్ముకున్న డబ్బులు రాక, రైతు భరోసా ఇవ్వక మరో పక్క ఎరువుల కొరతతో అన్ని విధాలుగా రైతులకు కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఉన్నత అధికారులు దృష్టి సారించి ఎరువుల కొరత లేకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

# గల్లీలో గలీజ్ దందాలు.. ఢిల్లీలో గులాంగిరి..

## రేవంత్ తీరుపై వేముల ప్రశాంత్ ఫైర్

**హైదరాబాద్ :** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాటాడారు. నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయటసహాయపడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని




నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా రఘునందన్‌పై, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.

# సింగరేణి సంస్థ కీలక నిర్ణయం.. కార్మికుల కోసం మరో పథకం

**ఖమ్మం జిల్లా** సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకు ంది. వారి కుటుంబాలకు నమ్మకం, భరోసా కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ తెలిపింది. ఇంతకు సంస్థ తీసుకున్న నిర్ణయం ఏంటంటే.. కార్మికుల కోసం ఆ సంస్థ మరో బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీని ప్రకారం ఇకపైన సింగరేణి కార్మికులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే.. వారి కుటుంబాలకు రూ.1.25 కోట్లు పరిహారం అందించ నుంది. ఈమేరకు బుధవారం నాడు సింగరేణి సంస్థ.. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ.. ఇది అత్యద్భుత నిర్ణయమని ప్రశంసించారు. ప్రమాదవశాత్తు కార్మికులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చాం అని



తెలిపారు. అయితే ఇప్పటికే సింగరేణి సంస్థ.. కార్మికుల కోసం కోటి రూపాయల బీమా పథకాన్ని అమలు చేస్తుంది. ఇప్పుడు తీసుకువచ్చిన రూ.1.25 కోటి బీమా పథకం.. దీనికి అదనం అని సీఎండి బలరామ్ వెల్లడించారు. అంతేకాక మిగిలిన బ్యాంకులతో పోలిస్తే.. పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రమాద బీమా మొత్తాన్ని రూ.1.25 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని తెలిపారు. ఇక సింగరేణి కార్మికులు ఎవరైనా మరణిస్తే వారిది సహజమరణమైతే ఆ కుటుంబానికి సంస్థ నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని సీఎండీ బలరామ్ తెలిపారు. అలానే అవుట్ సోర్సింగ్ కార్మికుల కోసం రూ.40 లక్షల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. సంస్థ తీసుకున్న నిర్ణయం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేవ్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు.



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారం లో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరు గు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటికప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్దిని పక్కన పడేసినా టిడిప తన పోరా టాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకో గలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్టటుకుంది. ప్రజాస్వామ్యబద్దంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరుం.

# యూపిఐ పేమెంట్లపై పన్ను బాదుడు

**● దుమారం చెలరేగడంతో వెనక్కి తగ్గిన కేంద్రం ● భాగస్వామ్య పక్షాల ప్రభావం లేకుండా మోడీ నిర్ణయాలు**



**న్యూఢిల్లీ,జూన్12:** మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్దరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు. ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వర లోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జ్‌లను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు- వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహక రించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపో యారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి.

# మోగిన బడిగంటలు

**● ముగిసిన వేసివి సెలవులు ● తెరుచుకున్న స్కూళ్లు**



**హైదరాబాద్,జూన్12:** బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్ల బడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగి యడంతో కొత్త అందాలు సంతరించు కొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశా లలు పునఃప్రారంభ మయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువా రం నుంచి తెరుచుకున్నాయి. చిన్నా రుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజే యనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

# వివేకవంతంగా సాగాలి !

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూన్12:** ధర్మ పక్షపాతులైన పాండవుల శక్తిని గ్రహించక, అహంకరించి దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. అహంకారంతో దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. అతని అహంకారమే అతడిని అంతమొందించింది. రాజ్యంమీద ఆశ అతడిని సర్వనాశనం చేసింది. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు.

## 213. మంది అక్రమ దుకాణ షాపులు తొలగింపు



**అడ్డతీగల 13:**అడ్డతీగల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన 213 మందికి నోటీసులు అందజేసామని ఎమ్మార్వో తేజ అశ్విని గురువారం తెలిపారు ప్రధాన రోడ్డుకు ఇరువైపుల స్థలాలను ఆక్రమించిన వారికి ఏడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రెవెన్యూ సిబ్బంది కొలతలు కొలిసి మార్కింగ్ ఇచ్చారు. కొంతమంది స్వచ్ఛందంగా అక్రమణాల ను గురువారం తొలగించుకుంటున్నామన్నారుద

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం





**అనంతపురం 12:**రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో గురువారం నిర్వ హించిన సుపరిపాలన కు ఏడాది కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ. టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి శాలిని. మాజీ మండల కన్వీనర్ చిదంబరదొర. గోరంట్ల మారుతి నాయుడు. సి వెంకటేశు. మాసూలు చంద్రమోహన్. గుర్రం లక్ష్మీనారాయణ. ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ. మట్లగొంది సర్పంచ్ రమేష్. బ్యాల్లసుదర్శన్. అట్టే శ్రీనివాసులు మట్లగొంది అనిల్. అట్టే రామాంజనేయులు. కొయ్యగూర పెద్దన్న. డీలర్లు సత్యనారాయణ. శివ. మహబూబ్ బాషా. చిన్నజాలలపురం సుధాకర్. వెంకట రమణ నాగరాజు ఆంజనేయులు. వీరాంజనేయులు. భాష కూరాకు రాముడు హనుమంతు. తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## తల్లికి వందనం చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రు ఖాతాలో జమ!



**అడ్డతీగల 13** అల్లూరి సీతా రామరాజు జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత, గురుకుల, కేజీ జీవీలతో కలిపి మొత్తం 2,894 స్కూలు ఉన్నాయి. వీటి పరిధిలో 1.85 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరితో పాటు ప్రైవేటు స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం కింద రూ 15 వేల చొప్పున తల్లిదండ్రుల ఖాతాలో జమ చేయనున్నారు. ఈసారి కొత్తగా ఒకటో తరగతి చేరే వారితో పాటు ఇంటర్ విద్యార్థులకు సైతం రూ 1,5000 అందనుంది

## అల్లూరు జిల్లాలో వాటర్ కోసం వాటర్ కోసం ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు



**అడ్డతీగల 13**రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో మూలంపాడు, దండంగి R&R కాలనీలో గత మూడు సంవత్సరముల నుండి సరైన చేతి బోర్లు లేకపోవడంతో నీటి సదుపాయం అందుబాటులో లేక గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆ గ్రామాలలో వీధిలైట్లు సరిగ్గా లేకపోవడం వల్ల చీకటిలో రాత్రులు నడవడానికి గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు ఈ పరిస్థితిని గమనించి ప్రభుత్వం వారు చర్య తీసుకోవాల్సిందని గ్రామస్తులు కోరడమైనది.


## పెద్దఅండుపల్లి గ్రామంలో గంగాలమ్మ తల్లి జాతర మహెూత్సవంలో పాల్గొన్న కంబాల...



పెద్ద అడ్డపల్లి శ్రీ గంగాలమ్మ తల్లి

**అడ్డతీగల 13** రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలంలో పెద్ద పెల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగాలమ్మ తల్లి జాతర మహెూత్సవాల్లో విశ్వహిందూ ధర్మ పరి రక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలిత గ్రామ గిరిజ నులు, మహిళలు ఆయనకు ఆరతు పట్టి, ఘన స్వాగతం పలికారు. గంగాలమ్మ అమ్మవారి ని, దర్శించుకుని బోనాలు కార్యక్రమంలో పాల్గొన్నా రుజాతర సందర్భంగా నిర్వహించిన అన్నసంత ర్పణ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు గారు 1,50,000 రూపాయలు విరాళాన్ని కమి టీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, బిజెపి నాయకులు గిరిజనులు పాల్గొన్నారు.

## రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలి :ఏఓ అన్వేష్ కుమార్




**అనంతపురం 12:**శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న రైతన్నలు అన్నదాత సుఖీభవ కోసం ప్రతి రైతు కూడా వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రంలో ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. పిఎం కిసాన్ వస్తున్న రైతులతో పాటు ప్రతి రైతు కూడా అన్నదాత సుఖీభవ కోసం ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియ జేశారుమండల వ్యాప్తంగా 8258 మంది రైతులు అర్హులుగా వున్నట్లు తెలియజేశారు.

# కుట్టు మిషన్ - ఇంటింటి ఆత్మీయనేస్తం

**(13 జూన్ "జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం" సందర్భంగా)**

పూర్వకాలంలో నూలు వస్త్రాలను శ్రమించి చేతులతో కుట్టుకునే సంస్కృతి నుంచి నేడు కుట్టు యంత్రం లేదా సీవింగ్ మిషన్ ఆవిష్కరణ తర్వాత అతి తక్కువ సమయం, శ్రమ వెచ్చించా అత్యంత సులభంగా,అందమైన రీతుల్లో వస్త్రాలు కుట్టుకోవడానికి మార్గం సుగమం అయ్యింది. నేడు ఇంటింటి నేస్తం అయ్యింది కుట్టు మిషన్. మహిళలకు ఆకడత్న మిత్రుడి వలె నిలుస్తూ, జీవనోపాధులను చూపుతోంది అద్భుత కుట్టు యంత్రం. నేడు వస్త్ర పరిశ్రమ కొత్త పుంతలు తొక్కడానికి నేడు కుట్టు మిషన్లు మానవ ప్రమేయ యంత్రాలు, ఎలక్ట్రానిక్, కంప్యూటరైజ్డ్, ఎలక్ట్రిక్ రూపాల్లో పలు సైజులు, ఆకృతుల్లో కనిపిస్తున్నాయి. కుట్టు మిషన్ల రాకతో టైలరింగ్ వృత్తితో పాటు అసంఖ్యాక మహిళలు ఇంటి నుంచే బట్టలు కుడుతూ తమ తమ జీవనోపాధులను పొందడం జరుగుతున్నది.

**జాతీయ కుట్టు మిషన్ దినం:**

కుట్టు మిషన్ ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 13 జూన్న "జాతీయ కుట్టు మిషన్ దినం లేదా నేషనల్ సీవింగ్ మిషన్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. కుట్టు మిషన్ ఆవిష్కరణ మానవాళి నిత్య జీవితంలో, జీవనశైలిలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. ఫ్యాషన్ ప్రపంచానికి ఇది ఓ అద్భుత వరంగా మారింది. పెద్ద ఎత్తున వస్త్రాలను తయారు చేయడం, ఫ్యాషన్ లోకంలో అసంఖ్యాక డిజైన్లను పరిచయం చేయడం,వస్త్ర పరిశ్రమ రూపురేఖల్ని మార్చి వేయడం కొనసాగుతోంది.నేడు టైలరింగ్ వృత్తులు, ఫ్యాషన్ డిజైనర్లు, సాధారణ మహిళలు, అభిరుచి కలిగిన వ్యక్తులు కుట్టు మిషన్ ప్రాధాన్యాలను గుర్తించి దాని ప్రచారానికి ఎనలేని కృషి చేస్తున్నారు. జాతీయ కుట్టు మిషన్ దినం వేదికగా కుట్టు మిషన్ ప్రదర్శనలు,కుట్టు మిషన్ పని తీరు పట్ల అవగాహన,కుట్టు మిష న్ సహాయంతో తయారు చేసిన పలు రకాల వస్త్ర డిజైన్ల ప్రదర్శనలు, ప్రఖ్యాత టైలర్లను సన్మానించడం లాంటివి చేయవచ్చు.

**కుట్టు మిషన్ పుట్టుక :**

కుట్టు మిషన్ చరిత్ర 150 ఏండ్ల క్రితమే ప్రారంభమైంది. 13 జూన్ 1829 రోజున ఫ్రెంచ్ టేలర్ "బార్థలెమి టిమ్మోనియర్" కృషితో కుట్టు యంత్రం కనుగొనబడింది. అంతకు పూర్వం పలు ప్రయత్నాలు జరిగిన విషయం కూడా జరగడం జరిగింది. 10 సెప్టెంబర్ 1847న అమెరికన్ "ఇలియాస్ హెూవె" తొలిసారి కుట్టు మిషన్ను పేటెంట్ చేసారు. 1851లో "ఐజాక్ సింగర్" అను శాస్త్రవేత్త అత్యాధునిక కుట్టు యంత్రం రూపొందింది వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడం జరిగింది. కుట్టు మిషన్ తయారీలో తమ మేధస్సును వెచ్చించిన పలువురు ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలపడం మన కనీస బాధ్యత అవుతుంది. నేడు వస్త్ర పరిశ్రమ పెద్ద ఎత్తున పెరగడానికి పునాదిగా కుట్టు మిషన్ నిలుస్తున్నది. నేడు కుట్టు మిషన్ సామాన్యుల ఇంటిలో ఒక భాగం అయ్యింది.మహిళలు తమ ఇంటి వస్త్రాలను, జీవనో పాధి గా ఇతరుల వస్త్రాలను కుట్టడానికి మన కుట్టు మిషన్ దోహద పడుతున్నది. మనకు వస్త్రాలను కుట్టి, మన అందాన్ని ఇనుమ డింపజేస్తున్న టైలర్స్కు కృతజ్ఞతలు తెలుపుదాం. కుట్టు మిషన్ల ప్రదర్శనలకు వెళ్లి పలు రకాల కుట్టు యంత్రాలను చూసి వద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# తల్లికి వందనం పథకానికి మంగళం పాడారు..!

**-13న తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన**





**తిరుపతి:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న తల్లికివందనంకు మంగళం పాడారని వైఎస్ఆర్సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, యువజ విభాగం అధ్యక్షులు ఉదయ్ వంశీలు విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈనెల 13వ తేదీన శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా విద్యార్థి విభాగం, యువజన విభాగాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టున్నట్లు వారు వివరించారు. ఈ మేరకు బుధవారం ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. 2024 - 25 విద్యాసంవత్సరంకు చదువుకునే పిల్లల తల్లులకు ఒక్క రూపాయి కూడా జమ చేయని కూటమి ప్రభుత్వం 2025 - 26 విద్యాసంవత్సరం ప్రారంభమై పాఠశాలలు తెరచుకున్నా సరే ఆ పథకం మాట ఎత్తడం లేదని ఆరోపించారు. అదేవిధంగా ఒక ఏడాది కాలంగా ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెనలకు నిధులు చెల్లించకపోవడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టను న్నామని స్పష్టం చేశారు. 13న తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే నిరసనకు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. నిరసన వ్యక్తి చేసిన తరువాత కలెక్టర్కు వినతి పత్రం అందించడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

# ప్రకృతి వ్యవసాయ విధానంలో 365 రోజుల భూమిని పచ్చగా ఉంచడం ప్రకృతి వ్యవసాయ ముఖ్య లక్ష్యం



**సంబేపల్లి జూన్,12** సంబేపల్లి మండలంలోని నారాయణ రెడ్డి గారి పల్లె యూనిట్ నారాయణ రెడ్డి గారి పల్లెలో ఈరోజు ప్రకృతి వ్యవసాయ విధానంలో 365 రోజుల లీడ్ ఫార్మర్ నాగమణి ఇంటిదగ్గర పెరటి తోటను ఏర్పాటు చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి లక్ష్మి మరియు డిఎంఎంటిలు ఆచారి సుబ్రమణ్యం వీర నాగయ్య మరియు ఐసిఆర్పీలు శకుంతల రామానుజులమ్మ వెరిఫికేషన్ సిబ్బంది అందరూ కలిసి ప్రకృతి వ్యవసాయ విధానం ప్రతి ఒక్క రైతు వారి ఇంటి దగ్గర ఉన్న ఖాళీ ఆవరణం లో కూరగాయ మొక్కలు మరియు విత్తనాలు వారి ఇంటి అవసరాలకు కూరగాయలు ఆకుకూరలు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించుకుని వారి కుటుంబ సభ్యులు ఆహారంగా తీసుకున్నట్లయితే మంచి పోషకాలు మరియు మినరల్స్ సమృద్ధి గా అంది దీనివలన విషరహిత కూరగాయలు తినకుండా సహజసిద్ధముగా పండించిన కూరగాయలు తినడం వలన వారి పిల్లల ఆరోగ్యం వారి ఆరోగ్యం సక్రంగా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా సంఘ సభ్యుల ద్వారా ముందుకు తీసుకెళ్లి కార్యక్రమంలో భాగంగా ఈరోజు విత్తనాలను విత్తన గుళికలుగా తయారుచేసి చూపించడం జరిగింది ప్రతి ఒక్క రైతు ప్రస్తుత వర్షాలను ఉపయోగించుకుని విత్తనాలు వేసుకోవాలని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతులు మహిళా సంఘ సభ్యులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తి మండలం లోని రెగ్యులర్ విద్యుత్ శాఖ అధికారులు నియమించాలి సిపిఐ

**వెల్దుర్తి మండలంలో ప్రతి రోజు కరెంట్ ప్రాబ్లం**
**పట్టించుకోని విద్యుత్ శాఖ లైన్మెన్లు అధికారులు**
**పట్టణంలోని ఫ్రిజ్జులు టీవీలు ట్యూబ్లైట్లు ఎగిరిపోవడం**
**రాత్రుల పూట కరెంటు లేక ఇబ్బంది పడుతున్న చిన్నపిల్లలు..?**
**గ్రామపంచాయతీ నిధులు ఎక్కడ...?**
**ఇన్చార్జి గ్రామపంచాయతీ సెక్రెటరీ గురుస్వామి సస్పెండ్ చేయాలి...?**
**సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ.డిమాండ్ చేశారు**



**కర్నూలు జిల్లా :** స్థానిక సిపిఐ వెల్దుర్తి మండల కార్యాలయంలో వారు మాట్లాడుతూ వెల్దుర్తి మండలం లోని కరెంటు రావడం పోవడం ఎక్కువగా జరుగుతుందని వీధులలో దీపాలు లేక ఉన్న కూడా లేనట్టుగా ఉన్న దీపాలను వెలగకుం డగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతిరోజు కూడా రాత్రుల సమ యంలో కరెంటు లేకపోవడం చాలా బాధాకరమన్నారు కరెంటు రావడం పోవడం వలన ఇంట్లో ఉన్న వాళ్లకు ఫ్రిజ్జు టీవీలు ట్యూబ్ లైట్లు ఎగిరిపోవడం జరుగుతుంది కరెంటు ప్రాబ్లం ఉన్నందువలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున వెల్దుర్తి మండలంలో రెగ్యులర్గా మండల విద్యుత్ శాఖ అధికా రులు నియమించాలని వారు డిమాండ్ చేశారు 5. 6. 13.14 .15. వ వార్డు పది రోజులకు ఒకసారి నీటి సమస్య వస్తుందని అధికారులకు తెలిపితే పట్టణంలోని కరెంటు రావడం పోవడం వలన నీటి సమస్య ఏర్పడిందని తెలపడం జరిగింది ఏది ఏమైనా అధికారుల మధ్యలో నలిగిపోతున్న ప్రజల జీవితాలు త్రాగడానికి గుటికలు నీళ్లు ఇవ్వలేని ఈ అధికారులు పంచాయతీ కార్యదర్శి గురుస్వామి సస్పెండ్ చేయాలి చేయాలని డిమాండ్ చేశారు

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పైన తాడపత్రి కమిషనర్ కి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్



**తాడపత్రి నియోజకవర్గ ప్రతినిధి: 12:** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారంగా జీతాలు చెల్లించాలని అనారోగ్యం తో చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని60 సంవత్సరాల రిటర్మెంట్ పేరుతో తొలగిస్తున్న కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు వారి కుటుంబంలో ఒక ఉపాధి కల్పించాలనిమరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్సిగ్రేసియా చేసి అమలు చేయాలనిపట్టణ ప్రజలకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచాలనిఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు ప్రజలతోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయా లని కార్మికుల పైన అధికారుల వేధింపులు కక్ష సాధింపులు ఆపాలని ఔట్సోర్సింగ్ మున్సిపల్ పారిశుధ్యం మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనంఇవ్వాలని కమిషనర్ శివరామకృష్ణ కి సిఐటియు నాయకత్వం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజే యడం జరిగినది ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మున్సిపల్ అడ్మినిటేషన్ ,ప్రిన్సిపల్ సెక్రెటరీ కి, సిడిఎంఏ కి అందజేసి న్యాయమైన ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేని పక్షాన ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులందరూ సమ్మెబాట పట్టడానికి సంసిద్ధమవుతామని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణపట్టణ సిఐటియు నాయకత్వం ఉమా గౌడ్ ఇంజనీరింగ్ సెక్షన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జుబేర్ శ్రీరాములు ఉపాధ్యక్షులు బహుభాష ట్రెజరర్ ప్రసాద్ ,ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు పాల్గొనడం జరిగినది ,

# ధన్యవాదాలు తెలిపిన నార్పల ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి హనుమంతు

**అనంతపురం 12:**నిన్నటి రోజున నార్పల మండలం క్రాసింగ్ ఆర్ డి టి ఆఫీస్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ మీటింగ్ జరిగినది ఈ కార్యక్రమంలో గడ్డం నాగేపల్లి గ్రామానికి చెందిన హనుమంతు మాదిగ నూతన కమిటీగా ఎన్నిక చేయడం జరిగినది ఎమ్మార్పీఎస్అనుబంధం ఎం.ఎస్పి అనంతపురం జిల్లా గౌరవ సలహాదారునుగా నార్పల ఎం ఆర్ పి ఎస్ ఇంఛార్జి గ గడ్డం నాగయ్య పల్లి హనుమంతు ను ఏకివగ్రికంగా ఎంపిక చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి నార్పల మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ నాయకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నా కావున ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఎమ్మార్పీఎస్ లీడర్లకు ఎమ్మెస్పీ లీడర్లకు గ్రామ లీడర్లకు ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని నార్పల ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి హనుమంతు తెలియజేశారుఈ కార్యక్రమంలోగడ్డం నాగేపల్లి పెద్ద గంగయ్యనార్పల మండల ప్రసాదు గొల్లపల్లి వీరప్ప సి రామచంద్ర నార్పల పెద్దిరాజు జయరాం గోపాల్ తుంపెరా మల్లికార్జున లక్ష్మీనారాయణ రామకృష్ణ కేశేపల్లి పెద్ద ఎర్నాగప్ప మరియు ఇతరులు పాల్గొన్నారు



## ఏపి రాష్ట్ర మహిళ కమీషన్ చైర్మన్ రాయపాటి శైలజాను కలసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ



**అనంతపురం ప్రతినిధి: 12:**అనంతపురం ఉమ్మడి జిల్లా లో విద్యార్థులు, బాలిక ల మీద హత్యాచారాలు హత్యలు జరుగతున్నాయి వాటిని నివారించాలని, హత్య కు గురైన గిరిజన విద్యార్థి కుటుంబం ను ఆదుకోవాలని, దళిత బాలిక కు మెరుగైన వైద్యం అందించాలని, ఈ రెండు కుటుంబల కు ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంటి స్థలం, 5.ఎకరాలు భూమి ప్రభుత్వం ఇవ్వాలని కోరినాము.నిందితులకు బెయిల్ ఇవ్వకుండా ఫాస్ట్రక్ కోర్ట్ ద్వారా విచారణ జరిపి బాధితుల కు సత్వార న్యాయం జరిగేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము, తెలియ జేయడం జరిగింది. కార్యక్రమం లో పోలా వీర ఎరుకుల సైన్యం. నాయకులు, ఎర్రిస్వామి ఎస్సీ ఎస్టీ అనంతపురం డివిజన్ సభ్యులు. ప్రభాకర్ మీనుగా రామాంజనేయులు ఎస్సీ ఎస్టీ ఫోరమ్ నాయకులు. వంశీ కృష్ణ. జిల్లా అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ ఫోరమ్. తదితరులు పలుగోన్నారు.

## ఏజెన్సీలో నాలుగు మండలాల్లో పవర్ కట్




**రంపచోడవరం ప్రతినిధి: 13**రంపచోడవరం డివిజన్లోని నాలుగు మండలాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని డీఈఈ గాబ్రియల్. గురువారం మీడియాకు తెలిపారు మారేడుమిల్లి. అడ్డతీగల. వై రామవరం. రాజవొమ్మంగి మండలాల్లో పవర్ కట్ ఉంటుందని తెలిపారు విద్యుత్తు లైన్లు పై ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపడుతున్నారు మనీ వెల్లడించారు

## కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉంది



**ఆదోని :** కూటమి పాలన ఏడాది పూర్తయిన సంద ర్భంగా ఎల్లార్తి లోని షేక్షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కూటమి ప్రభుత్వం పాలన ఏడాది ముగియడంతో ఈ రాష్ట్ర నికి ప్రజలకు అంతా మంచి జరగాలని అలాగే నూతన రాజధాని అమరావతిని మరియు సాగునీటి ప్రాజెక్టులు పోలవరం లాంటి వి పూర్తిచేసి రాబోయే 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారే ఉండాలని ఆ విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆయనకు సహాయ సహకారాలు అందించాలని ఎల్లార్తి షేక్షావలి దర్గాలో ఆదోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి,మారుతి నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు తిరుమలరెడ్డి కలసి ప్రత్యేక ప్రాంతంలో పాల్గొన్నారు

## అంజీర్ పండ్లలో అసలు రహస్యం ఏంటో తెలుసా..? నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..



పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఏ పండు ప్రత్యేకత దానిదే. దేని ప్రయోజనాలు దానివే. అయితే, అంజీర పండ్ల ప్రత్యేకత, లాభాలు చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. అవును, అత్తి పండ్లు అని పిలువబడే, అంజీర పండ్లు ప్రతి రోజూ తినడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నా రు. అంజీర పండ్లతో రక్త హీనతను నివారిస్తుంది. బలహీనత తొలగిపోతుంది. అంజీరా పండ్లతో ఇంకా ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..అంజీర్ పండులో యాంటీ ఆక్సిడెంట్ పాలీఫెనల్స్ ఉంటాయి. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి మనల్ని కాపాడు తుంది. తద్వారా ప్రాణాంతక వ్యాధులు మన దరిచేరవు. అంజీర్ పండ్లలో డైటరీ ఫైబర్ ఉంటుంది, జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు మంచి రెమిడీ. ఇది ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. దయాబెటిస్ ఉన్నవారు వీటిని కొద్ది మొత్తంలో తినవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు.ఈ పండ్లలో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాదు అంజీర్ పండ్లు రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బీపీ కూడా అదుపులో ఉంటుంది. తద్వారా గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది హైపర్ టెన్షన్ సమస్య రాకుండా ఉంటుంది.అంజీర్ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌లా పనిచేస్తుంది. రోజూ అంజీరా తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం సమస్య లేకుండా నివారిస్తుంది. అంజీర పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. మహిళలు రుతుస్రావానికి ముందు, హార్మోన్‌ల మార్పుల సమయంలో అత్తిపండ్లను తినడం మంచిదిఅంజీర పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో పాటు చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్‌లు సి, ఇ, ఎ కూడా సమృద్ధిగా ఉన్నాయి. కాబట్టి, తరచూ అంజీర పండ్లు తినటం వల్ల చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.ఎముకల బలానికి కూడా అంజీర పండ్లు తోడ్పడుతాయి. నానబెట్టిన అత్తిపండ్లలో క్యాల్షియం, ఫాస్పరస్ ఎక్కువగా ఉండటంవల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అందుకే అంజీర పండ్లను రాత్రి పూట నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే వాటిని తినటం వల్ల మంచి మేలు కలుగుతుంది.

## ఎక్కిళ్లు ఎందుకు వస్తాయో తెలుసా? ఇలా చేస్తే చిటికెలో ఉపశమనం..

ఎక్కిళ్ళు ఎవరూ ఊహించని విధంగా సడెన్‌గా వస్తాయి. అయితే ఓ పట్టాన ఇవి ఆగవు. చిరాకు తెప్పిస్తాయి. పైగా అందరి ముందు ఇలా ఆగకుండా ఎక్కిళ్లు వస్తే కాస్త సిగ్గుపడటం కూడా అనివార్యం. అయితే సహజంగా ఎక్కిళ్లను పోగొట్టడానికి ఏం చేయాలో చాలా మందికి తెలియదు. కొంతమంది ఎక్కిళ్ళు వచ్చిన వెంటనే నీళ్లు..ప్రతి ఒక్కరికీ ఎక్కిళ్ళు వస్తాయి. ఎక్కిళ్ళు ఎందుకు వస్తాయో తెలుసా?ఎక్కిళ్ళు చాలా సాధారణం. అవి శరీరంలోని డయాఫ్రాగమ్ కండరాల సమస్యల వల్ల సంభవిస్తాయి. ఇది మన శ్వాసకు సంబంధించినది. ఈ కండరం అకస్మాత్తుగా సంకోచించినప్పుడు ఎక్కిళ్ళు వస్తాయి. కానీ ఎక్కిళ్ళు రావడానికి ఇది ఒక్కటే కారణం కాదు. ఎక్కిళ్ళు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. చాలా త్వరగా ఆహారం తినడం లేదా చాలా త్వరగా నీరు త్రాగడం వల్ల కడుపులోకి చాలా గాలి ప్రవేశిస్తుంది. సోడా, బీర్ వంటి అధిక కార్బోనేటేడ్ పానీయాలు తాగడం వల్ల కూడా ఎక్కిళ్ళు వస్తాయి.అలాగే చాలా ఆకలిగా ఉన్నప్పుడు ఒకేసారి తినడం వల్ల ఎక్కిళ్ళు వస్తాయి. అలాగే కారంగా ఉండే ఆహారాలు తినడం, ధూమపానం చేయడం, ఒత్తిడి, ఆందోళనతో బాధపడటం వల్ల కూడా ఎక్కిళ్ళు వస్తుంటాయి.ఎక్కిళ్ళు తగ్గించడానికి చిట్కాలు ఎక్కిళ్ళు తగ్గాలంటే నీళ్లు తాగాలి. ఇలా చేయడం వల్ల ఎక్కిళ్ళు తగ్గుతాయి.చల్లటి నీరు తాగడం వల్ల ఎక్కిళ్ళు తగ్గుతాయి.ఎక్కిళ్ళు త్వరగా తగ్గడానికి నోటిలో కొంచెం చక్కెర వేసుకుని నెమ్మదిగా నమిలినా తగ్గుతాయి.అన్నం తినడం వల్ల ఎక్కిళ్ళు తగ్గుతాయి.

## ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పైన తాడపత్రి కమిషనర్ కి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్



**తాడపత్రి నియోజకవర్గ ప్రతినిధి: 12**రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారంగా జీతాలు చెల్లించాలని అనారోగ్యం తో చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని60 సంవత్సరాల రిటర్మెంట్ పేరుతో తొలగిస్తున్న కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు వారి కుటుంబంలో ఒక ఉపాధి కల్పించాలనిమరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్సిగేసియా చేసి అమలు చేయాలని అనంత పురం అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు మాట్లాడుతూ పట్టణ ప్రజల కు అనుకూలం గా కార్మికుల సంఖ్య పెంచాలనిఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు ప్రజలతోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్మికుల పైన అధికారుల వేధింపులు కక్ష సాధింపులు ఆపాలని ఔట్సోర్సింగ్ మున్సిపల్ పారిశుద్ధ్యం మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలనిసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కమిషనర్ శివరామకృష్ణ కి సిఐటియు నాయకత్వం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేయడం జరిగినది ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మున్సిపల్ అడ్మినిటేషన్ ,ప్రిన్సిపల్ సెక్రెటరీ కి, సిడిఎంఏ కి అందజేసి న్యాయమైన ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేని పక్షాన ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులందరూ సమ్మెబాట పట్టడానికి సంసిద్ధమవుతామని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణపట్టణ సిఐటియు నాయకత్వం ఉమా గౌడ్ ఇంజనీరింగ్ సెక్షన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జుబేర్ శ్రీరాములు ఉపాధ్యక్షులు బహుభాష ట్రెజరర్ ప్రసాద్ ,ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు పాల్గొనడం జరిగినది ,

## 11 ఏళ్ల మోడీ పాలన భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టింది

**సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, సబ్ కా సాత్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా మోదీ ప్రభుత్వ 11ఏళ్ల ప్రస్థానం... దిగ్విజయ ప్రయాణం..**

**11 ఏళ్ల అమృత కాలంలో, ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి , ప్రపంచానికి చూపించిన మోడీ... గ్లోబల్ లీడర్ గా ప్రధానికి గుర్తింపు...**

**తెలంగాణ స్టేట్ లో ఫెయిల్యూర్ కాంగ్రెస్ గవర్నమెంట్... గత బి ఆర్ ఎస్ నేటి కాంగ్రెస్స్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమి లేదు...**

**డబల్ ఇంజన్ సర్కార్ తో బిజెపి పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి పరుగులు పెడుతుంది...**

**బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి**





2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ,11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ,సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రస్థానం , దిగ్విజయ ప్రయాణం కొనసాగుతుందని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున సాయంత్రం తల్లోజు ఆచారి మీడియాతో మాట్లాడారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు . కోవిడ్ సమయం నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా రేషన్ బియ్యం ప్రధాని మోదీ అందిస్తున్నారని , ఇది చారిత్రకమైందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ తో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కోఆర్డినేషన్ తో బిజెపి పాలిత రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని మోసం చేసిందని విమర్శించారు. ఏ ఒక్క గ్యారెంటీని, ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసించడం లేదని , రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గత బిఆర్ఎస్, కాంగ్రెస్ సర్కార్ కు పెద్ద తేడా ఏమి లేదన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని , ఇక రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు .

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు అందుకు సంబంధించిన వివరాలను ఆచారి జి ఈ సందర్భంగా వివరించారు.

1) పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 31.3 లక్షల అర్హులైన రైతులలో 31.2 లక్షల మంది రైతులకు నిధులు బదిలీ చేయబడ్డాయిబీ నిధుల బదిలీ రేటు 2024-25లో 99% గా ఉంది.

2) పీఎం ముద్రా యోజన (2015-2024) కాలంలో 75,96,552 లోన్ ఖాతాలు మంజూరై, ?72,006.90 కోట్ల మేర రుణాలు మంజూరయ్యాయి, ఇందులో ?70,546.70 కోట్లు విడుదలయ్యాయి.

3) పీఎం జనధన్ యోజన కింద మొత్తం 1.27 కోట్ల లబ్ధిదారుల ఖాతాల్లో ?5,157.25 కోట్ల నిధులు ఉన్నాయి.

4) పీఎం స్వనిధి పథకం కింద 4,26,227 లబ్ధిదారులకు ?1,247.58 కోట్లు మంజూరై, ?1,226.43 కోట్లు విడుదలయ్యాయి.

5) పీఎం ఆవాస్ యోజన (పట్టణ) కింద 2024 వరకు 3.6 లక్షల ఇళ్లకు మంజూరు లభించగా, 2.4 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమై, 2.2 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందిబీ ?6,150.73 కోట్ల ఆర్థిక సహాయం మంజూరై, ?3,806.96 కోట్లు విడుదలయ్యాయి.

6) పీఎం గ్రామ సడక్ యోజన క్రింద 2024 వరకు 14,331 కి.మీ రోడ్లు మంజూరై 12,800 కి.మీ పూర్తి అయ్యాయిబీ 551 వంతెనలు మంజూరై 383 వంతెనలు పూర్తయ్యాయిబీ దీనిపై ?4,948 కోట్లు వ్యయం జరిగింది.

7) పీఎం జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్) కింద ఇప్పటివరకు మొత్తం 82,59,718 ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయిబీ గత 30 రోజుల్లో 6,268 కార్డులు విడుదలయ్యాయి.

8) నేషనల్ హైవేస్ కింద 2019 నుండి 2025 వరకు,జాతీయ రహదార్లు మొత్తం 1,488 కిలోమీటర్లు నిర్మించబడినవి, దీనిపై 19,000 కోట్లు వ్యయం జరిగింది.

9) పీఎం ఉజ్వలా యోజన కింద 2025 మార్చి వరకు 11,84,203 గ్యాస్ కనెక్షన్లు విడుదల చేయబడ్డాయి.

10) పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన క్రింద అంత్యోదయ అన్న యోజన ద్వారా 5.67 లక్షల కుటుంబాలు, మొత్తం 1.9 కోట్ల మందికి లబ్ధి చేకూరింది

11) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం 56 లక్షల క్రియాశీల కార్మికులు ఉన్నారుబీ 2020 నుండి 63 లక్షల ఆస్తులు నిర్మించబడ్డాయిబీ అదే కాలంలో ?22,000 కోట్ల ఖర్చు జరిగింది. 12)స్వచ్ఛ భారత్ పథకం క్రింద 6,093 కమ్యూనిటీ శౌచాలయ సముదాయాలు .31,27,637 వ్యక్తిగత గృహ శౌచాలయాలు నిర్మించబడినవిబీ 8,992 గ్రామాలు %ాణఖీ% ప్లస్‌గా ప్రకటించబడ్డాయిబీ అలాగే స్వచ్ఛ భారత్ అర్బన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ 8,993 గ్రామాలలో, ద్రవ వ్యర్థాల నిర్వహణ 8,456 గ్రామాలలో అమలులో ఉంది.

**మౌలిక సదుపాయాల విజయాలు**

తొలిసారిగా పసుపు బోర్డును 2023లో తెలంగాణకు కేటాయించింది నరేంద్ర మోదీ సర్కారు.

తెలంగాణలోని ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది.

**రైల్వేలు:**తెలంగాణలో రైల్వే రంగానికి ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా భారీగా పెట్టుబడులు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, సామర్థ్య పెంపు, మరియు సుస్థిర రవాణాకు మొత్తంగా రూ. 80,000 కోట్లను కేటాయించింది.ఇందులో ఇప్పటికే రూ. 42,000 కోట్లు ప్రాజెక్టులపై ఖర్చు చేస్తున్నారు. ౧ వీటిలో ఎలక్ట్రిఫికేషన్, కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునికీకరణ పనులు ఉన్నాయి. ఇప్పటివరకు కొత్తగా 346 కిలోమీటర్ల రైలు మార్గాలు నిర్మితమయ్యాయి.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్, వరంగల్, కరీంనగర్ స్టేషన్లను ఇప్పటికే ప్రధాని మోదీ గారు వర్చువల్‌గా ప్రారంభించారు.సికింద్రాబాద్ మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు రూ.1,000 కోట్లు కేటాయించింది కేంద్ర సర్కారు. అదనంగా, 39 మోడల్ రైల్వే స్టేషన్ల పునఃనిర్మాణానికి రూ. 400 కోట్లు వెచ్చిస్తోంది. సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.720 కోట్లు కేటాయించింది కేంద్రం. ఇదే తరహాలో నాంపల్లి, కాచిగూడ వంటి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్టేషన్లను కూడా ఆధునికీకరిస్తోంది కేంద్ర సర్కారు.తెలంగాణలో 40 స్టేషన్లను అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేస్తోంది కేంద్రం. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 119 స్టేషన్లను పునఃనిర్మించడానికి ఎంపిక చేశారు.అభివృద్ధికి కేంద్రం ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులు. రాష్ట్ర స్థాయి ఆమోదాల కోసం వేచి ఉండకుండా కేంద్రం ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులను ప్రారంభించింది. ఇది అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యతను సూచిస్తుంది.తెలంగాణలో ఇప్పటికే 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.తెలంగాణకు రైల్వే తయారీ యూనిట్‌ను మంజూరు చేసింది కేంద్ర సర్కారు. దీనిని ?521 కోట్లతో కాజీపేటలో నిర్మించనున్నారు. ఎంఎంటీఎస్ ఫేస్-2 పనులకు కేంద్రం రూ.1,100 కోట్లు కేటాయించి, మౌలాలి - సనత్ నగర్ మార్గాన్ని ఈ ఏడాది ప్రారంభించింది.

**రోడ్లు:**తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ రహదారి ప్రాజెక్టులు:కేంద్రం గత 11 సంవత్సరాల్లో 2,600 కి.మీ కొత్త జాతీయ రహదారులను నిర్మించింది. ఇది 2014 కి ముందు ఉన్న 2,500 కి.మీ పొడవు కంటే రెట్టింపు కంటే ఎక్కువ, దాదాపు 1.25 లక్షల కోట్లు ఖర్చు చేసింది.తెలంగాణలో మరో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరించాలని కేంద్రం భావిస్తోంది.కొనసాగుతున్న పనులలో ఏమేం ఉన్నాయంటే ఇండోర్ మరియు హైదరాబాద్ మధ్య 770 కి.మీ.లతో కూడిన గ్రీన్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి మీదుగా వచ్చే ఏడాది ప్రారంభించబడుతుందని అంచనా.కశ్మీర్ నుంచి కన్యాకుమారివరకు సూరత్-నాసిక్-అహ్మద్‌నగర్-షోలాపూర్-కర్నూలు-హైదరాబాద్-చెన్నై-కన్యాకుమారి మీదుగా వెళ్లే 1,100 కి.మీ జాతీయ రహదారి తెలంగాణ గుండా వెళ్లనుంది.

సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే (221 కి.మీ) ౧ రూ. 8,000 కోట్లు హైదరాబాద్-విశాఖ హైవే (164 కి.మీ) ౧ రూ. 6,040 కోట్లు నాగపూర్-విజయవాడ హైవే (565 కి.మీ) ౧ రూ. 16,000 కోట్లు ఆసిఫాబాద్-మంచిర్యాల, భూపాలపల్లి-హన్మకొండ-వరంగల్-ఖమ్మం కారిడార్ (401 కి.మీ) ౧ రూ. 13,300 కోట్లు నిర్మాణంలో ఉన్న ముఖ్య ప్రాజెక్టుల్లో ఇవీ కొన్ని.దాదాపు 350 కి.మీ పొడవున్న ప్రతిష్టాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టును భారత ప్రభుత్వ ?20,000 కోట్లతో నిర్మించనుంది.హైదరాబాద్ చుట్టూ రాబోయే 350 కి.మీ పొడవైన ప్రాంతీయ రింగ్ రోడ్డు చుట్టూ ఔటర్ రింగ్ రైల్వే రోడ్ (ఓ ఆర్ ఆర్) ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దాదాపు ?26,000 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసిన ఈ ప్రాజెక్టుకు తుది స్థాన సర్వే కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ?13.95 కోట్లు మంజూరు చేసింది.ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలు, వైద్య విద్య మరియు పరిశోధన సౌకర్యాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను స్థాపించింది.కేంద్ర ప్రభుత్వం ?6,338 కోట్ల వ్యయంతో రామగుండం ఎరువుల కార్పొరేషన్ లిమిటెడ్‌ను పునరుద్ధరించింది.సుమారు 2,170 కోట్ల అంచనా వ్యయంతో 'హసన్-చర్లపల్లి ఎల్పీజి పైప్‌లైన్ ప్రాజెక్ట్' నిర్మించింది. కర్ణాటకలోని హసన్‌ను చర్లపల్లి (హైదరాబాద్ శివారు ప్రాంతం)తో కలిపే ఈ ఎల్పీజి పైప్‌లైన్, ఈ ప్రాంతంలో ఎల్పీజి రవాణా మరియు పంపిణీకి సురక్షితమైన, ఖర్చు-సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన మార్గాలను ఇది అందిస్తుంది.అదనంగా, కృష్ణపట్నం నుండి హైదరాబాద్ (మల్కాపూర్) వరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) యొక్క బహుళ-ఉత్పత్తి పెట్రోలియం పైప్‌లైన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం ?1,940 కోట్లు.2015 నుండి అమృత్ మిషన్ కింద తెలంగాణలో ?810 కోట్ల వ్యయంతో మురుగునీటి పారుదల మరియు సెప్టేజ్ నిర్వహణబీ వరద నీటి పారుదలబీ హరిత ప్రాంతాలు మరియు ఉద్యానవనాలుబీ నాన్-మోటరైజ్డ్ పట్టణ రవాణా వంటి మొత్తం 41 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.ప్రసాద్ పథకం కింద అలంపూర్ జోగులాంబ దేవి ఆలయం, భద్రాచలం రామాలయం, రామప్ప రుద్రేశ్వరాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది కేంద్ర సర్కారు.హృదయ్ పథకం కింద ఎంపిక చేసిన నగరాల్లో ఒకటైన వరంగల్‌కు ?70 లక్షలు కేటాయించింది కేంద్రం. మన్యంకొండ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, నిజామాబాద్ డిచ్‌పల్లి రామాలయం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, సిద్దిపేట రామలింగేశ్వర ఆలయం, హైదరాబాద్ ఎల్లమ్మ ఆలయం మరియు రంగారెడ్డి మైసిగండి మైసమ్మ ఆలయం వంటి కొన్ని చిన్న ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేసింది.తెలంగాణకు మూడు ప్రధాన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లు మంజూరు అయ్యాయి: మిల్లెట్ల గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, హైదరాబాద్: ఇది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ద్వారా నడిపించబడుతుంది.కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, సికింద్రాబాద్: దేశీయ రైల్వే భద్రతా సాంకేతికతను అభివృద్ధి చేయడం కోసం 274 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబడుతోంది.నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ స్కిల్ సెంటర్లలో భాగంగా ?60,000 కోట్లతో అభివృద్ధి చేయబడుతోంది. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లను అప్‌గ్రేడ్ చేయడం మరియు భారతదేశం అంతటా ఐదు నైపుణ్య-కేంద్రీకృత జాతీయ కేంద్రాలను స్థాపించడమే దీని లక్ష్యం.

మీడియా సమావేశానికి ముందు 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్ ను తెల్లోజు ఆచారి ప్రారంభించారు.అలాగే వివిధ రంగాల ప్రొఫెషనల్ తో మీటింగ్ జరిగింది. ప్రొఫెషనల్ మీటింగ్లో పలువురు మోడీ ప్రభుత్వ పనితీరిపై ప్రశంసలు కురిపిస్తూ మాట్లాడారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు గీత మూర్తి, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్ర ప్రసాద్ , జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీ నారాయణ, మాడ వెంకటరెడ్డి , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, ప్రోగ్రామ్ ఇన్చార్జి గుజ్జుల శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బండ రమణారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభం పిల్లలకు తొలిరోజే ఎగ్ బిర్యానీ....



**కల్వకుర్తి:జూన్ 12**,వేసవి సెలవుల తర్వాత అంగన్వాడీ కేంద్రాలు, పాఠశా లలు తెరుచుకున్నాయి. ఈ మేరకు అంగన్వాడీ కేంద్రాల వద్ద, ప్రభుత్వ పాఠశాలల వద్ద అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు స్వాగతం పలికారు తొలిరోజు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు.పట్టణంలోనిసుభాష్ నగర్ కాలనీకి చెందిన అంగన్వాడీ కేంద్రంలో మొదటి రోజు చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మెనూ లో ఎగ్ బిర్యానీ పెట్టడంతో సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్ అలివేలు,సుజనమ్మ స్వయం గా చిన్నారులకు వడ్డించారు.ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభ దినం సందర్భంగా ప్రత్యేకంగా చిన్నారులకు ఎగ్ బిర్యానీ మధ్యాహ్నం భోజనంలో వడ్డించారు.ఇటీవల అంగన్వాడీ కేంద్రాలలో ఫుడ్ మెనూతో మార్పులు చేసింది ప్రభుత్వం. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందించను న్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. వారానికి రెండు, మూడు సార్లు వడ్డించాలని చెప్పారు.

# నిక్షయ్ పోషకాహార కిట్లు పంపిణీ



**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం జూన్ 12**
జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మట్టంపల్లి యందు మండల పరిధిలోని క్షయ వ్యాధి బాధితులకు క్షయ వ్యాధి చికిత్సలో భాగంగా వారికి పోషకాహారాన్ని అందించడం ద్వారా వారి వ్యాధి నిరోధకతను పెంచడం మరియు వారు క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేయడం ద్వారా మండలంలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు కృషి చేయాలని, ఇందుకు గాను అందరూ ఆరోగ్య సిబ్బంది మరియు మండల ప్రజలు అందరూ సహకరించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ కోరారు. ఒక్కొక్కరికి ఆరునెలల చికిత్సకు సరిపోయేలా మొత్తం 40 మందికి గాను 240 నిక్షయ్ పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్ విలువ సుమారు 800 రూపాయలు ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా దాతలు మరియు స్వచ్ఛంద సంస్థలు ఈ సహాయాన్ని వ్యాధి గ్రస్తులకు అందిందిస్తే వారికి నిక్షయ్ మిత్ర అనే గౌరవాన్ని మరియు ప్రశంసా పత్రాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమములో వైద్య సిబ్బంది మరియు క్షయ వ్యాధి గ్రస్తుల కుటుంబాలవారు పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా ఆర్గనైజర్ గా చెన్నాల రాజన్న నియామకం



**ఆదిలాబాద్ : జూన్ 12**, ఆదిలాబాద్ జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా ఆర్గనైజర్ గా చెన్నాల రాజన్న ను నియమిం చినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సమాచార హక్కు చట్టం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. సహ చట్టం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్, తన నియామకానికి సహకరించిన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్ సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి: జూన్ 12** 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన టీచర్స్ ఎమ్మెల్సీ ముల్క కొమురయ్య ని శాలువాతో సత్కరించి ఆహ్వానించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 11 సంవత్సరాల బిజెపి పాలనలో నరేంద్ర మోడీ చేసిన సాహస పాలన, సుపరిపాలన దేశ అభివృద్ధి, ప్రపంచ దేశాలతో పోటీపడి ఇప్పుడు అగ్రస్థానానికి చేరువలో ఉన్న భారతదేశాన్ని ఈ స్థాయి కి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ సమయంలో దేశాన్ని కాపాడుకోవడం మే కాకుండా ఆపరేషన్ సిందూర్‌తో మహిళా శక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే కాకుండా విదేశాల్లో భారతదేశం యొక్క పేరును మార్మోగించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి స్పోక్స్ పర్సన్ రాని రుద్రమదేవి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు,మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , కుసుమ సతీష్ ,తిరుపతి రెడ్డి. ముంద్రాతి వెంకటేశ్వర్లురణ ప్రతాప్ రెడ్డి .ముత్తిరెడ్డి కేశవరెడ్డి,వివిధ మూర్చ లా అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**గుర్రంపోడు :జూన్ 12**, గుర్రంపోడు మండల కేంద్రం లోని కస్తూరిబా పాఠశాలను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సందర్శించారు పాఠశా లలోని మౌలికవసతుల గురించి సమస్యల గురించి ఎస్ ఓ విజయ శ్రీ అడిగి తెలుసుకు న్నారు అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ విద్యార్థులు బలబద్ధకమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించాలని తెలియ జేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల,ఎస్ఓ విజయశ్రీ,ఆర్ ఐ నజీర్, గుర్రం పోడు సెక్రటరీ నాగరాజు,ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆసిఫాబాద్ లో గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ కు సన్మానం

**కొమరం భీం ఆసిఫాబాద్ : జూన్ 12** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని దీక్ష భూమి వద్ద ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ డివిజన్ అధ్యక్షులు జాడి రవి దాస్, కార్యదర్శి నైతం కిరణ్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు



కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం సహ చట్టం సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు దుర్గం సుధాకర్, మాన్కరే జనార్ధన్,చునర్కర్ శ్రీకాంత్, డి.వై.ఎఫ్.వై జిల్లా అధ్యక్షులు గేడం టీకనంద్, స్వేరో మండల నాయకులు గోలేటి నగేష్ తదితరులు పాల్గొన్నారు

# 32వ డివిజన్ లో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ - రవి

**వరంగల్ జిల్లా: జూన్. 12.** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ- రవి స్థానిక డివిజన్లో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సరం కి గాను అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా అమ్మ మాట అంగనవాడి బాట జూన్ 15 నుండి 17వ తేదీ వరకు అంగనవాడి సేవలలో భాగంగా అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం - ఆరోగ్య విద్య వంటి సేవలను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి భోజనంలో ప్రతి బుధవారం బిర్యానీ, కోడిగుడ్లు, పోషకాహారాలను చిన్న పిల్లలకు, గర్భిణీలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధం గా అక్కడికి వచ్చిన మిగతా పిల్లలు తల్లిదండ్రులతో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం



శిశు సంక్షేమ శాఖ ద్వారా శిశువుల, గర్భిణీలకు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అన్ని రకాల పోషక ఆహారాలలో అందిస్తునారని అన్నారు. అదేవిధంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడికి పంపించి అక్కడ ఇచ్చే పోషకాహారం తీసుకునేలా చూడాలి అని తద్వారా పిల్లల ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం



లో చిన్న పిల్లలకి ఉచితంగా పలకల పంపిణీ మండ సుజాత చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో సూపర్వైజర్ ఎం రమాదేవి, అంగన్వాడి కేంద్రం టీచర్స్ విజయలక్ష్మి, కళ్యాణి సబిత, స్వరూప, సరిత, లతా, సునీత, ఆశా వర్కర్లు మరియు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత లెర్నింగ్ లైసెన్స్ ల పంపిణి చేసిన టాస్క్ -సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి:జూన్ 12** కల్వకుర్తి మండలం 24 గ్రామ పంచాయతీలకు చెందిన దాదాపు 90 మందికి పైగా అభ్యర్థులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఉచిత లెర్నింగ్ లైసెన్స్ ల అందజేశారు.కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత లెర్నింగ్ లైసెన్స్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు.గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ సహాయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, మేళా లైసెన్స్ కొరకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గ్రామాల వారిగా లెర్నింగ్ లైసెన్స్ అందించే ప్రక్రియలో భాగముగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులకు గురువారం లెర్నింగ్ లైసెన్స్ లు అందించడం జరిగింది, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... మేము గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొన్ని అనివార్య



కారణాల వలన లైసెన్స్ లు అందించే ప్రక్రియ కొంచెం ఆలస్యం కావడం జరిగిందని, దరఖాస్తు పెట్టుకొని లెర్నింగ్ లైసెన్స్ ఎగ్జామినేషన్ పూర్తి చేసుకున్న వాళ్లందరికీ ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ అందిస్తున్నామని, గురువారం కల్వకుర్తి మండలంలో దాదాపు 90 మందికి పైగా లెర్నింగ్ పత్రాలు అందజేశామని,మండలాల వారిగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గం మొత్తంగా దరఖాస్తు చేసుకున్న అందరికి అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.. లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ,ఇంత మంచి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, సమాజంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా బాధ్యతతో ఉండాలని అందరికి ఉచిత లైసెన్స్ అనే కార్యక్రమం చేపట్టిన సుంకిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలోమండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్,వివిధ గ్రామాల సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,నంబి ఇస్తారి,విజేందర్ రెడ్డి,మధు, పరమేష్,వినోద్ రెడ్డి,తిరుపతిరెడ్డి,ఎముకరవి ఐలెన్,మహేందర్,యువజన నాయకులు శివప్రసాద్, పర్వపాకుల రమేష్,మాలిక్ లతో పాటు ఫౌండేషన్ సభ్యులు గణేష్ శ్రీపతి,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు నిలువుదోపిడి...

**కల్వకుర్తి:జూన్ 12**,కల్వకుర్తి పట్టణంలో ప్రైవేటు పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేసేవారు లేక, యాజమాన్యం ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తే విద్యార్థుల తల్లి తండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోయింది.చదువుకునే రోజులు పోయి, చదు వు కొనుక్కొనే రోజులు వచ్చాయి.చివరకు చదువు కొనుక్కొని, తల్లిదండ్రులు అడుక్కోవలసిన వరకు ప్రైవేట్ సంస్థల దోపిడీ ఆగేలా లేవు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పేదవాడి శ్రమ దోపిడీగా మారింది. ఈ పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు చేసిన తపన, ప్రైవేట్ విద్యాసంస్థలకి లాభ మార్గంగా మారింది. చదువు పేరుతో డబ్బుల దోపిడీకి తెరలేపారు.పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో ఆగడాలు పెరిగిపోయాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పేరుకు తగ్గట్టుగా ఉన్న పాఠశాల చూసుకుంటున్నారు కానీ వాళ్ళు రోడ్డు మీదకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు అని గమనించడం లేదు. పాఠశాలలో ఫీజుల దోపిడీ, చాలదని విద్యార్థుల పాఠ్య పుస్తకాలకు, నోట్ బుక్ లకు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఆ పాఠశాల నుంచే పాఠ్య పుస్తకాలు,నోటుబుక్స్ కొనాల్సిందేనని పాఠశాల యాజమాన్యం గట్టి నిబంధనలు విధిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలో పుస్తకాల విక్రయం నిషేధం అని తెలిసి కూడా యాజమాన్యం అమ్ముతున్న, అధికారులు మాత్రం తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్నారు.నర్సరీ నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు భారీగా ఫీజులు పెంచిందే కాక 5వ తరగతి,8వ తరగతి పుస్తకాలకు 19000/-వేల రూపాయలు వసూలు చేస్తున్నారు స్కూల్ యాజమాన్యం. ఈ పుస్తకాలు వార్షిక కాలం పాటు వస్తాయా అంటే అది పొరపాటే.. అంత మొత్తం వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు అడిగితే ఇష్టం ఉంటేనే స్కూల్లో ఉండండి, లేకుంటే స్కూల్ నుండి వెళ్లిపోవాలని ఆదేశాలు ఇస్తున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు.కొత్తగా యాప్ ద్వారా (infinity) (వాడుకలో లేని యాప్) డబ్బులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకుంటే 2000/-వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. వద్దు అని తలిదండ్రులు చెప్పిన, దాని వల్ల ప్రయోజనం లేదని చెప్పిన బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.విద్యార్థుల పాఠ్య పుస్తకాలను, నోట్ పుస్తకాలను శ్రీ చైతన్య స్కూల్ ప్రక్కనే ఒక ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకొని, యదేశ్చగా దందా సాగిస్తున్నా, అధికారులలో చలనం కూడా లేదని, ఇంత మొత్తం లో పాఠశాలల పేరిట దోపిడీలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం స్థానాలను ఉచితంగా కేటాయించాలని నిబంధన ఎక్కడ పాటించడం




లేదన్నారు. మరి ఫీజుల దోపిడీకి, పాఠ్య పుస్తకాల దోపిడీకి అడ్డుకట్ట వేస్తారా లేదా అనేది వేచి చూడాలి....

# భవిత కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి కలెక్టర్ ఇలా త్రిపాటి



**గుర్రంపోడు: జూన్ 12**
:ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న భవిత కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురు వారం ఆమె గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని పరిశీలించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మౌలిక సదుపాయాలైన ర్యాంప్, టాయిలెట్స్, రైలింగ్, తాగునీరు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని,అంతేకాక వారికి తగ్గట్టుగా కృత్యాధార పద్ధతిలో బోధన ఉండేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి వసతులపై ఆరా తీశారు. పోచంపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మ, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్పో. విజయ, ఆర్ఐ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయుంచాలి

## :-వ్యవసాయ అధికారి రాజు



**మద్నూర్ :జూన్ 12** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎరువుల దుకాణ దారులు రైతులకు అమ్మే ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని అధిక ధరలతో అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం రోజున మద్నూర్ మండలంలో మద్నూర్ సొసైటీ మరియు పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేయడం జరిగింది. సొసైటీ యందు యూరియా, డి ఏ పి అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ రైతులు అవసరమైన ఎరువులు సొసైటీ నుండి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే ప్రైవేటు ఎరువుల వ్యాపారులు ఎరువులను ఎమ్మార్పీ ధరకే అమ్మాలని హెచ్చరించడం జరిగింది. వచ్చిన స్టాక్ ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారినీ తెలియజేయాలి, రోజు వారి స్టాక్ ఎంత ఉందో స్టాక్ బోర్డ్ పెట్టాలి. ఈపాస్ ద్వారానే రైతులకు అమ్మాలి.రైతులు స్పీక్ డి ఏ పి కాకుండా అన్ని డి ఏ పి లను తీసుకోవాలని అన్ని డి ఏ పి లలో 18.46.0 నే ఉంటుంది కావున రైతులు గమనించి అన్ని కంపెనీల ఎరువులను తీసుకోవాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ బాబురావ్ పటేల్,సింగిల్ విండో సొసైటీ సిబ్బంది తైదల్ వార్ సునీల్, షాదుల్,డైరెక్టర్లు శివాజీ, టైదల్ వార్ రాజా, రైతులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూరన్‌కు బంపరాఫర్

**ఎంఐ న్యూయార్క్ జట్టుకు సారథిగా ఎంపిక**



**న్యూయార్క్:** రెండ్రోజుల క్రితమే అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన వెస్టిండీస్ మాజీ సారథి నికోలస్ పూరన్‌కు బంపరాఫర్ దక్కింది. శుక్రవారం (జూన్ 13) నుంచి అమెరికా వేదికగా జరగాల్సి ఉన్న మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) మూడో సీజన్‌లో అతడు.. ఎంఐ న్యూయార్క్ ఫ్రాంచైజీకి కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు యజమానులుగా వ్యవహరిస్తున్న రిలయన్స్.. న్యూయార్క్ జట్టునూ దక్కించుకున్న విషయం విదితమే. ఎంఎల్‌సీ 2023 సీజన్‌లో న్యూయార్క్ తరఫున ఆడిన పూరన్.. 388 పరుగులతో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించకున్నా పూరన్‌పై నమ్మకముంచిన ఎంఐ.. అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించింది. న్యూయార్క్ జట్టులో పూరన్‌తో పాటు రషీద్ ఖాన్, పొలార్డ్, డికాక్ వంటి అంతర్జాతీయ స్టార్లు కూడా ఉన్నారు. ఈనెల 13 నుంచి జులై 14 దాకా ఎంఎల్‌సీ మూడో సీజన్ జరగాల్సి ఉంది.

# నేనైతే కోహ్లీని కెప్టెన్ చేసేవాణ్ని: రవిశాస్త్రి



**ముంబై:** టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ నిర్ణయం కోట్లాది అభిమానుల ందరి మాదిరిగానే తననూ షాక్‌కు గురిచేసిందని భారత క్రికెట్ జట్టు మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి పేర్కొన్నాడు. ఒక చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ.. 'కోహ్లీ ఉన్నఫళంగా టెస్టులకు రిటైర్మెంట్ పలకడం నన్ను ఒకరకంగా బాధించింది. అతడి రిటైర్మెంట్ విషయంలో బోర్డు (బీసీసీఐ) సరిగ్గా అతడు ఈ ఫార్మాట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడు. దూకుడైన ఆటతీరుతో టెస్టులనుఅభిమానుల ందరి మాదిరిగాం ఆసక్తికరంగా మార్చాడు. అతడి రిటైర్మెంట్ విషయంలో బోర్డు (బీసీసీఐ) సరిగ్గా వ్యవహరించాల్సింది. కానీ అలా జరుగలేదు. ఒకవేళ నాకు అవకాశమిస్తే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నుంచి వచ్చిన వెంటనే కోహ్లీని కెప్టెన్ చేసేవాణ్ని' అని అన్నాడు.

# రెండు రోజుల్లో బీసీసీఐ కీలక సమావేశం..

# ఐపీఎల్ ట్రోఫీ సంబురాలపై ఆంక్షలు..!

యావత్ భారత క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన చిన్నస్వామి తొక్కిసలాట పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విక్టరీ పరేడ్‌లో పాల్గొనేందుకు చిన్నస్వామి స్టేడియానికి వచ్చిన అభిమానుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోవడం అందర్నీ కలచి వేసింది. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకోవాలనుకుంటోంది. ఐపీఎల్ ట్రోఫీ గెలుపొందిన తర్వాత జరిపే విజయోత్సవాలపై మార్గదర్శకా లు జారీ చేయనుందనే వార్తుల వినిపిస్తున్నాంఌ.చిన్నస్వామి తొక్కిసలాపై విచారం వ్యక్తం చేసిన బీసీసీఐ సెక్రటరీ సైకియా ప్రణాళికా లోపమే ఘటనకు కారణమని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. భద్రతా ఏర్పాట్లు తీసుకొని ఉంటే తొక్కిసలాట జరిగి ఉండేది కాదని ఆయన అభిప్రాయంవ్డాడు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ జూన్ 14 శనివారంనాడు కీలక సమావేశం నిర్వహించనుంది. రాజీవ్ శుక్లా పూర్తి స్థాయి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న తొలి సమావేశం




# తొక్కిసలాట కేసులో ఊరట.. ఆర్సీబీ ఉద్యోగికి బెయిల్

చిన్నస్వామి తొక్కిసలాటకు సంబంధించిన కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉద్యోగికి ఊరట లభించింది. తొక్కిసలాటకు బాధ్యులంటూ పోలీసులు అరెస్ట్ చేసిన ఆర్సీబీ మార్కెటింగ్, రెవెన్యూ హెడ్‌గా పని చేస్తున్న నిఖిల్ సొసాలే కు బెయిర్ వచ్చింది. గురువారం న్యాయస్థానం అతడికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అంతేకాదు దేశం విడిచి పెట్టవెళ్లకుండా పాస్‌పోర్టును అప్పగించాలని ఆదేశించింది. ఆర్సీబీ విజయోత్సవం యాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలటాలో 11 మంది మరణించారు. దాంతో, కర్నాటక ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనకు బాధ్యులైన ఫ్రాంచైజీ మార్కెటింగ్ హెడ్ సొసాలేతో పాటు ఆ ఈవెంట్‌ను నిర్వహించిన డీఎన్ఏ (ఎంటర్‌టైన్‌మెంట్ ఉద్యోగులైన కిరణ్ కుమార్(సీనియర్ ఈవెంట్ మేనేజర్), సునీల్ మథ్యూ(బిజినెస్ అఫైర్స్ ఉపాధ్యక్షుడు)లను జూన్ 6 శుక్రవారం పోలీసులు ఆరెస్ట్ చేశారు. ఆ రోజు ఉదయం నేర విభాగానికి




చెందిన పోలీసులు సొసాలేను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. అయితే.. అతడి తరఫు న్యాయవాది అరెస్టును ఖండిస్తూ హై కోర్టులో దావా వేశారు. బుధవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం గురువారం బెయిల్ మంజూరు చేసింది ఎఫ్ఐఆర్‌లో ఏముందంటే..'ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆర్సీబీ విజేతగా నిలవడంతో కర్నాటక ప్రభుత్వం విక్టరీ పరేడ్‌ను నిర్వహించింది. జూన్ 3న చిన్నస్వామి స్టేడియంలో సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు బెంగళూరు ఆటగాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు స్టేడియానికి అభిమానులు భారీగా పోటెత్తారు. అసంఖ్యాకంగా వచ్చిన ఫ్యాన్స్‌ను అదుపు చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు. 35 వేల మంది సామర్థ్యమే ఉన్న స్టేడియంలోకి అభిమానులను పంపడంలో నిర్వాహకులు స్పష్టమైన ప్రణాళికతో లేరు. దాంతో, గేట్ నంబర్ 2, 2ఏ, 6, 7, 15, 17, 18, 20, 21 నంబర్ గేట్ల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆర్సీబీ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో అందరికి ప్రవేశం ఉచితం అని పోస్ట్ పెట్టడంతోనే అభిమానులు భారీగా స్టేడియానికి వచ్చారు. అందువల్లే తొక్కిసలాట జరిగింది' అని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# ప్రపంచ స్నూకర్ టోర్నీకి శ్రీకాంత్

**భారత జట్టుకు ఎంపికైన తెలంగాణ క్యూయిస్టు**




**హైదరాబాద్,:** బహ్రెయిన్ వేదికగా ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న ప్రతిష్టాత్మక ప్రపంచ జూనియర్ స్నూకర్ చాంపియన్‌షిప్ టోర్నీకి తెలంగాణ యువ క్యూయిస్టు జీ శ్రీకాంత్ ఎంపికయ్యాడు. ఈ మెగాటోర్నీలో శ్రీకాంత్.. భారత్ తరఫున బరిలోకి దిగనున్నాడని తెలంగాణ క్యూ స్పోర్ట్స్ అసోసియేషన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న శ్రీకాంత్.. బెంగళూరులో ఇటీవల జరిగిన సెలెక్షన్ క్యాంప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. టాప్ ప్లేయర్స్ అయిన దేవ్‌సింగ్‌పై 3-0తో అదే జోరులో మయాంక్ కార్తీక్‌ను 2-1తో చిత్తుగా ఓడించిన శ్రీకాంత్..ప్రపంచ టోర్నీకి భారత జూనియర్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. మెగాటోర్నీలో ఆడబోతున్న హైదరాబాదీ ప్లేయర్ స్పందిస్తూ 'ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 13 ఏండ్ల వయసులోనే స్నూకర్‌ను కెరీర్‌గా ఎంచుకున్నాను. ఆటను జాగ్రత్తగా పరిశీలించిన నేను ప్రతీ రోజు గంటలకొద్ది ప్రాక్టీస్ చేసి నైపుణ్యం దక్కించుకున్నాను. కెరీర్ మొదట్లో చాలా మంది నా సత్తాపై అనుమానాలు వ్యక్తం చేశారు. నీవు ఇందులో విజయవంతం కాలేవంటూ నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. కానీ వారి అంచనాలు తలకిందులు చేస్తూ ఒక్కో మెట్టు ఎదిగాను. నా ప్రయాణంలో సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు' అని అన్నాడు.

# సత్తాచాటిన రవికుమార్ జాతీయ మాన్‌సూన్ రెగెట్టా టోర్నీ

**హైదరాబాద్,** హైదరాబాద్ హుసేన్‌సాగర్ వేదికగా జరుగుతున్న జాతీయ మాన్‌సూన్ రెగెట్టా చాంపియన్‌షిప్‌లో తెలం గాణ యువ సెయిలర్ రవికుమార్ బన్నెవోలు సత్తాచాటాడు. బుధవారం జరిగిన బాలుర అండర్-15 అప్టిమిస్టిక్ ఫ్లీట్‌లో బరిలోకి దిగిన రవికుమార్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. రసూల్‌పుం ాలోని ఉద్భవ్ స్కూల్‌లో చదువుతున్న రవికి తొలుత మెరుగైన ఆరంభం దక్కినప్పటికీ ఆరో స్థానానికి పడిపోయాడు. అయితే అలలను తనకు అనుకూలంగా మలుచుకుంటూ ముందకుసాగిన రవి..తారా అనాథ ఆశ్రమానికి చెందిన నవీన్‌ను వెనక్కి నెడుతూ టాప్‌లో నిలిచాడు. బాలికల అండర్-15 విభాగంలో తమిళనాడు యువ సెయిలర్ శ్రేయకృష్ణ ఒక దశలో 9వ స్థానానికి పడిపోయినా



..అద్భుతంగా పుంజుకుని అగ్రస్థానంలోకి రాగా, లాహిరి(తెలంగాణ) రెండో స్థానంలో ఉంది. బాలుర సబ్‌జూనియర్ కేటగిరీలో తెలంగాణకు చెందిన రిజ్వాన్ మహమ్మద్ టాప్‌లో దూసుకెళుతున్నాడు. మలేషియాలో ఈనెల 16 నుంచి మొదలయ్యే యూత్ ఇంటర్నేషనల్ సెయిలింగ్ టోర్నీకి హైదరాబాద్ నుంచి 10 సెయిలర్లు ఎంపికయ్యారు

# కౌంటీల్లో తిలక్ వర్మ హాంప్‌షైర్‌కు ఆడనున్న హైదరాబాదీ బ్యాటర్

**హైదరాబాద్, :** ఐపీఎల్ ముగియడంతో పరిమిత ఓవర్లలో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించే యువ క్రికెటర్లు ఇంగ్లండ్‌లో జరిగే కౌంటీల బాట పట్టారు. ఇప్పటికే రుతురాజ్ గైక్వాడ్.. యార్క్‌షైర్‌తో ఒప్పందం కుదుర్చుకోగా, తాజాగా టీమ్ఇండియా టీ20 జట్టులో కీలక బ్యాటర్‌గా ఉన్న తిలక్ వర్మ సైతం కౌంటీల్లో ఆడేందుకు సుముఖత వ్యక్తం చేశాడు. ఈ మేరకు హాంప్‌షైర్ జట్టు అతడిని సంప్రదించగా అందుకు ఈ హైదరాబాదీ బ్యాటర్ అంగీకరించినట్టు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఒక ప్రకటనలో తెలిపింది. 22 ఏండ్ల తిలక్.. కౌంటీ చాంపియన్‌షిప్ లీగ్‌లో విజయవంతం కావాలని హెచ్‌సీఏ వెల్లడించింది.



# వడ్డీరేట్లు తగ్గించిన మూడు బ్యాంకులు?

**న్యూఢిల్లీ, :** రిజర్వుబ్యాంక్ కీలక వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మరో మూడు ప్రభుత్వరంగ బ్యాంకులు వడ్డీరేట్లను అరవాతం వరకు కోత పెట్టాయి. వీటిలో కెనరా బ్యాంక్‌తోపాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు ఉన్నాయి. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎలఎల్ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు యూనియన్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు ప్రకటించాయి. కానీ, కెనరా బ్యాంక్ ఆర్ఎల్ఎలఆర్‌ని 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో నూతన, పాత రిటైల్(గృహ, వాహన, వ్యక్తిగత) రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నాయి




# ఔషధానికి ఏఐ దన్ను పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో

# అత్యాధునిక ఏఐ ఆధారిత జెనోమిక్ సొల్యూషన్స్

**ఎంజీఐ టెక్‌తో జీనీపవరెక్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం**




**హైదరాబాద్ :** లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది. అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పులూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ఫ్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తొలిసారి బేబి బంప్‌తో కనిపించిన లావణ్య త్రిపాఠి క్యూట్ అంటూ కామెంట్స్



మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటిం చారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావ డంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

## ప్రమాదంపై స్పందించిన నిఖిల్.. ఏమన్నాడంటే..!






వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తూ ఉన్న నటుడు నిఖిల్. కార్తికేయ 2 చిత్రంతో నిఖిల్ పాన్ ఇండియా స్టార్‌గా కూడా మారాడు . ఆయన ప్రస్తుతం ఇండియా హౌస్%-% పేరుతో ఓ సినిమా చేస్తున్నారు. దీనికి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సమర్పకులుగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే అనుకోకుండా ఈ మూవీ సెట్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ శంషాబాద్‌లో సమీపంలో జరుగుతుంది. షూటింగ్‌లో భాగంగా సముద్రం సీన్లు తీసేందుకు భారీగా సెట్ ఏర్పాటు చేశారు. దీంతోపాటు భారీగా వాటర్ ట్యాంక్‌ని కూడా ఏర్పాటు చేశారు. వాటర్ ట్యాంక్ ఒక్కసారిగా కూలిపోవడంతో పలువురు సాంకేతిక సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనతో సినిమా సెట్ మొత్తం జలమయమైంది ఈ ప్రమాదంతో సినిమాకు తీవ్ర నష్టం వాటిల్లినట్టు సమాచారం. వాటర్ ట్యాంకర్ పేలడంతో నీళ్లన్నీ సెట్‌లోకి వరదలా పోటెత్తడం వలన సెట్ నాశమైందని సమాచారం. ఇక లైట్లు.. కెమెరాలు.. ఇతర సినిమా షూటింగ్ సామగ్రి దెబ్బతిందని చిత్రబృందం తెలిసింది. ఇక సెట్‌లో నిఖిల్ ఉన్నాడా, లేదా అనే సందేహం అందరిలో ఉండగా, ఈ క్రమంలో నిఖిల్ స్పందించారు . తన సోషల్ మీడియా ద్వారా స్పందించిన నిఖిల్.. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించే ప్రయత్నంలో కొన్నిసార్లు రిస్క్‌లు తప్పవని అన్నారు. అయితే అలాంటి సమయంలోనే ఈ ఘటన జరిగింది. మా సిబ్బంది తీసుకున్న తక్షణ జాగ్రత్తల వల్ల పెను ప్రమాదం నుంచి బయటపడ్డాం అని నిఖిల్ పేర్కొన్నారు. కాకపోతే దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. దేవుడి దయ వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు, అందరం సురక్షితంగా ఉన్నాం అని నిఖిల్ స్పష్టం చేశారు. ఈ సినిమాలో నిఖిల్ సరసన సయీ మంజ్రేకర్ కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. 1905 కాలం నాటి ప్రేమ, విప్లవం వంటి అంశాలతో కూడిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపుదిద్దు కుంటోంది. ఈ ప్రమాదం కారణంగా చిత్రీకరణకు స్వల్ప అంతరాయం కలిగినప్పటికీ, త్వరలోనే తిరిగి ప్రారంభించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాదే మూవీని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# వివాదాలకి చెక్.. చంద్రబాబుతో భేటి

## అయ్యేందుకు సిద్ధమైన టాలీవుడ్ ప్రముఖులు



టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. "రిటర్న్ గిఫ్ట్" అంటూ వ్యాఖ్యలు చేస్తూ తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, "పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం" అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు టాలీవుడ్ సినీ ప్రముఖులు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే ప్రక్రియకు పవన్ కళ్యాణ్ సారధ్యం వహించనున్నట్లు సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రెండేళ్ల కూతురికి 250 కోట్ల ఆస్తి రాసిచ్చిన స్టార్ హీరో.. బాలీవుడ్‌లో హాట్ టాపిక్





తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఆస్తులు కూడబెట్టడం, వారిని భవిష్యత్తులో స్థిరంగా నిలబెట్టాలని ప్రయత్నించడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొందరు పిల్లలు పెద్దయ్యాక వారికి ఆస్తులు రాసిచ్చినా, కొన్ని కుటుంబాల్లో మాత్రం ముందుగానే వారసత్వంగా రిజిస్టర్ చేస్తారు. తాజాగా బాలీవుడ్ స్టార్ దంపతులు రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ తమ కుమార్తె రాహా కపూర్ విషయంలో చేసిన పని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 2022 నవంబర్‌లో జన్మించిన రాహా కపూర్ వయసు ఇంకా రెండు సంవత్సరాలే. అయితే ఇప్పటికే ఆమె పేరు మీద భారీ ఆస్తి రిజిస్టర్ చేయబడిందన్న వార్త బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ముంబై నగరంలోని ఖరీదైన ప్రాంతమైన బాంద్రాలో వీరికి ఒక ఇల్లు ఉంది. ఆ ఇంటి విలువ ఏకంగా 250 కోట్లు ఉంటుందట.. ఈ ఆస్తి మొదటగా రాజ్ కపూర్ నుంచి రిషి కపూర్, తర్వాత రణబీర్ కపూర్ కి వారసత్వంగా వచ్చింది. గత సంవత్సరంలో ఈ బిల్డింగ్‌ను రణబీర్ పూర్తిగా రీ మోడలింగ్ చేయించినట్టు సమాచారం. ఇది ఆరు అంతస్థుల లగ్జరీ బిల్డింగ్ అని తెలుస్తుండగా, ఇందులో అత్యాధునిక సదుపాయాలతో ని పాటు అన్ని వసతులు ఉండేలా రూపొందించబడింది. రూ. 250 కోట్ల విలువైన లగ్జరీ బిల్డింగ్‌ను రణ్‌బీర్ %-% ఆలియా జంట తమ కుమార్తె రాహా పేరుతో రిజిస్టర్ చేయించారట. దీనికి సంబంధించిన లీగల్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయని సమాచారం. ఇక త్వరలోనే రణ్‌బీర్ ఫ్యామిలీ ఈ ఇంటిలోకి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. అయితే రెండేళ్ల వయసులోనే 250 కోట్ల ఆస్తికి యజమానిగా మారిన రాహా, బాలీవుడ్ నిక సదుపాయాలతో ని పాటు అన్ని వసతులు చరిత్రలోనే రికార్డ్ నెలకొల్పిందని అంటున్నారు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నెటిజన్లు "ఇదే భవిష్యత్‌కి ముందస్తు ప్లానింగ్" అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాహా కపూర్ చిన్నతనంలోనే స్టార్ వారసురాలిగా గుర్తింపు పొందడం సినిమా ప్రియులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.


# హరిహర వీరమల్లుపై క్రేజీ అప్‌డేట్..

## క్లైమాక్స్ వీఎఫ్ఎక్స్ కోసం అన్ని కోట్లు ఖర్చు పెట్టారా..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట. వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. జరుగుతుందో చూడాలి.

## పబ్‌లో గొడవ.. నటి కల్పిక గణేశ్‌పై కేసు నమోదు



నటి కల్పిక గణేశ్ పై కేసు నమోదైంది . హైదరాబాద్ నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ప్రిజం పబ్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించిన కారణంగా గచ్చిబౌలి పోలీసులునటిపై కేసు నమోదు చేశారు. నటి కల్పిక గత నెల 29న ప్రిజం పబ్‌కు వెళ్లింది. అక్కడ కేక్ విషయంలో కల్పిక గణేశ్‌కు, పబ్ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో నటి కల్పిక తమ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్లేట్స్ విసిరేయడం, సిబ్బందిని బాడీ షేమింగ్ చేయడం, బూతులు తిట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసుల సమక్షంలోనే హంగామా సృష్టించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసు లు కల్పికపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .మరోవైపు పబ్‌లో గొడవకు సంబంధించి కల్పిక ఇటీవలో ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన విషయం తెలిసిందే. ఓ కేక్ విషయంలో తనతో సిబ్బంది దురుసుగా ప్రవర్తించడమే కాకుండా డ్రగ్ ఎడిక్ట్ అంటూ దూషించారని అందులో పేర్కొంది. ఈ క్రమంలో సిబ్బందితో వాగ్వాదం జరిగిందని, అది ముదరడంతో పబ్ నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించారని తెలిపింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించింది.

## రష్మిక షేర్ చేసిన ఈ ఒక్క ఫొటోకి పిచ్చి లైక్స్.. అంత స్పెషల్ ఏంటంటే..!





కన్నడ బ్యూటీ రష్మిక హవా మామూలుగా లేదు. ఈ అమ్మడు పుష్ప, యానిమల్, ఛావా వంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో మోస్ట్ క్రేజీయస్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇటీవలి కాలంలో ఆమె చేసిన ప్రతి సినిమా 1000 కోట్ల కలెక్ట్ చేసి ఆమెను స్టార్ హీరోయిన్ గా మార్చేసింది. అయితే.. ఆ మూడు సినిమాల్లోనూ ఆమె భార్య పాత్ర పోషించడం విశేషం. ఈ రికార్డ్ రష్మికకే సొంతం కాగా, ఈ విషయంలో నాగార్జున కూడా రష్మికపై ప్రశంసలు కురిపించాడు. గత మూడేళ్లలో మా స్టార్ హీరోల్లో ఎవరూ 2000, 3000 కోట్లు గడించలేదు. కానీ రష్మిక ఆ అరుదైన రికార్డ్ ను దక్కించుకుంది అంటూ కుబేర సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాగార్జున ఇచ్చిన ఎలివేషన్ కి రష్మిక స్టేజ్ మీద ఉబ్బితబ్బిబ్బయింది. ప్రస్తుతం రష్మిక కుబేర సినిమా చేస్తున్నారు. కింగ్ నాగ్, ధనుష్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా శేఖర్ కమ్ముల డైరెక్షన్లో తెరకెక్కుతుండగా, మూవీని జూన్ 20 న విడుదల చేయనున్నారు. ఇటీవల కుబేర టీం చెన్నైలో ఓ ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేసింది. ఆ ఈవెంట్‌లో తాను చాలా ఎంజాయ్ చేశానని ట్వీట్ చేసింది రష్మిక. తన చిన్నతనాన్ని గడిపిన చెన్నైలో ఈ ఈవెంట్ జరగడం ఒకెత్తైతే.. ఈ ఈవెంట్లో కింగ్ నాగ్, ధనుష్‌తో క్యాండిడ్ మూమెంట్స్‌ను పంచుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొంది. అలానే కొన్ని పిక్స్ కూడా షేర్ చేసింది. అయితే ఓ పిక్ అందరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఆ పిక్ స్పెషాలిటీ ఏంటంటే.. కింగ్ నాగార్జున రష్మికకి ఏదో చెబుతుంటే ఆయాన కాళ్ల దగ్గర కూర్చుని రష్మిక వింటుంది. ఇంత ఎదిగిన కూడా రష్మిక సింప్లిసిటీ.. పెద్దలకు గౌరవించడం చూస్తుంటే తెగ ముచ్చటేస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే రష్మిక చిక్కుల్లో కూడా పడింది. ఈవెంట్‌లో మాట్లాడిన రష్మిక.. నా బాల్యం ఇక్కడే గడిపాను కాబట్టి చెన్నైకి నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంది. నాన్న ఇక్కడే పనిచేసినందున మేము చెన్నైలోనే నివసించాం. నేను రస్కిన్ అనే పాఠశాలలో చదువుకున్నాను. ఇప్పుడు ఆ పాఠశాల ఉందో లేదో నాకు తెలియదు. ఆ తర్వాత, మేము కూర్గ్‌కు వెళ్లాము. నేను నేర్చుకున్న మొదటి భాష తమిళం అని రష్మిక చెప్పడంతో కన్నడిగులు ఇప్పటికే కమల్ కన్నడని తక్కువ చేసి తమిళ భాషని పై స్థానంలో నిలబెట్టాడని కన్నడిగులు ఫైర్ మీదున్నారు. ఇప్పుడు రష్మికపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, దీనిపై అమ్మడు స్పందిస్తుందా అనేది చూడాలి.

# నాకు నిజంగా అవగాహన లేదు.. ఆధారాలు లేని అభియోగాలు నాపై మోపొద్దు: మంగ్లీ





తెలంగాణ పాటలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది ప్రముఖ సింగర్ మంగ్లీ. ఇప్పుడిప్పుడే కెరీర్‌లో ఎదుగుతున్న మంగ్లీ తన బర్త్ డే పార్టీతో చిక్కుల్లో పడింది. మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో మంగ్లీ తన బర్త్‌డే సందర్భంగా ఓ పార్టీ ఇచ్చింది. అయితే ఆ పార్టీలో గంజాయి, డ్రగ్స్ వినియోగం జరుగుతుందంటూ పోలీసులకి సమాచారం అందడంతో పోలీసుల బృందం రైడ్ చేశారు. ఇందులో భాగంగా దామోదర్ అనే వ్యక్తి గంజాయి సేవిస్తూ దొరికిపోయాడు. ఇక ఈ పార్టీలో తెలుగు సినిమా రంగానికి చెందిన యువ తార దివి , యువ పాటల రచయిత కాసర్ల శ్యామ్, యువ సింగర్ ధనుంజయ్, ఓ నిర్మాత కూడా ఉన్నట్టు తెలుస్తుంది. మంగ్లీ పార్టీకి సంబంధించిన ఫొటోలు , వీడియోలు నెట్టింట తెగ హల్‌చల్ చేశాయి. అయితే పార్టీకి హాజరుకాని కొందరు పేర్లు కూడా చేర్చడంతో కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కమెడియన్ రచ్చ రవి తన పేరు చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను సింగర్ మంగ్లీ పార్టీకి హాజరుకాలేదు. కానీ నేను ఆ పార్టీలో ఉన్నట్టు కొన్ని వార్తలు నా వద్దకు వచ్చాయి. నేను సినిమా షూటింగులతో బిజీగా ఉన్నాను. కనీసం నా ఫ్యామిలీని కూడా కలుసుకోలేని పరిస్థితి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861